



epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com




సంపుటి : 19 సంచిక : 42 | 22-04-2026 బుధవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00




## అప్పుడు కెసిఆర్‌కు.. ఇప్పుడు రేవంత్‌కు ఎటిఎంలా మారిన కాళేశ్వరం ప్రాజెక్ట్

కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సీఎం రేవంత్‌రెడ్డి మాట మార్చారని కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో జరిగిన స్కామ్ రూ.లక్ష కోట్లా? రూ.9వేల కోట్లా? అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబంలో ఒక్కరిపై అయినా ప్రభుత్వం చర్యలు తీసుకుందా అని నిలదీశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

2



## మరో సకల జనుల సమ్మెలా ఆర్టీసీ సమ్మె

తాము తలపెట్టిన సమ్మెకు అన్ని ఆర్టీసీ సంఘాలు, ప్రజా సంఘాలు మద్దతు ప్రకటించాయని ఆర్టీసీ జేఏసీ ఛైర్మన్ వెంకన్న తెలిపారు. సమ్మె నోటీసు ఇచ్చి 41 రోజులవు తున్నా.. ఇప్పటికీ ప్రభుత్వం, యాజమాన్యం చర్చలు జరపకపోవడం విచారకరమన్నారు. ఈ నెల 22 నుంచి తలపెట్టిన సమ్మెపై ఆర్టీసీ జేఏసీ నేతలు మీడియాతో మాట్లాడారు. సమ్మె కొనసాగుతుందని అన్నారు.

2



## పాలమూరు-రంగారెడ్డిపై అవాస్తవాల ప్రకటన

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు సంబంధించి బీఆర్ఎస్ నేతలకు మంత్రి వాకిటి శ్రీహరి సవాల్ విసిరారు. మంగళవారం మంత్రి మాట్లాడుతూ... పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ 95 శాతం పూర్తి అయినట్లు నిరూపిస్తే స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేస్తానని అన్నారు. నిరూపిస్తే ఇక్కడి నుంచి వెళ్లి ఇప్పుడే రాజీనామాకు సిద్ధమని మంత్రి స్పష్టం చేశారు. అంతేకాదు రాజకీయాలకు దూరంగా ఉంటానని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ఇంకా భ్రమల్లో ఉన్నారని.. ఆయన మాటలకు విశ్వసనీయత లేదని మంత్రి వ్యాఖ్యానించారు.

వార్త 2లో

# ఔను ..లాయర్లతో మాట్లాడడానికే ఢిల్లీ వెళ్లా

- కెసిఆర్ స్థాయి ఏంటో ప్రజలకు తెలుసు
- హుందాగా మాట్లాడడం నేర్చుకుంటే మంచిది
- కావాలనే కెసిఆర్ సభరోజు సభ పెట్టారు
- కురచ బుద్ధి చాటుకున్న రేవంత్ రెడ్డి



**బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ సూచన మేరకే ఢిల్లీ వెళ్లి లాయర్లను కలిసినట్లు మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సీఎం పెట్టే అక్రమ కేసులను ఎదుర్కొనేందుకే అక్కడి లాయర్లతో మాట్లాడినట్లు చెప్పారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. కాళేశ్వరం కేసులపై సీనియర్ లాయర్లతో చర్చించేందుకు వెళ్లినట్లు చెప్పారు. ఓటుకు నోటు కేసు కూడా రేపు సుప్రీంకోర్టులో విచారణకు రానుంది. ఆ కేసు గురించి కూడా న్యాయవాదులతో చర్చించాం అన్నారు.**

ఈ కేసులో అప్పటి ముఖ్యమంత్రి, హోం మంత్రి కూడా ఇంప్లీడ్ అయ్యారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక హోంశాఖ తరపున అనామక లాయర్‌ను పెట్టారు. నిందితుల తరఫున పేరు మోసిన లాయర్ ముకుల్ రోహత్గీని పెట్టుకున్నారు. రేపటి విచారణలో ముద్దాయిగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నారు. గత నాలుగున్నరేళ్లుగా ఆయన స్టే మీద ఉన్నారు.

వార్త 2లో



## సమ్మె ఆలోచన విరమించండి

చర్చలకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధమే

ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం వినతి

విభజనపై ఎంపి తేజస్వీ వ్యాఖ్యలపై చంద్రబాబుకు లేఖ

టీజీఎస్‌ఆర్టీసీ కార్మికులు తలపెట్టిన సమ్మెను వెంటనే విరమించాలని వారికి తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. మీ సమస్యలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కార్మికులకు ఆయన స్పష్టం చేశారు. ఆర్టీసి బలోపేతానికి తాము కృషి చేస్తున్నామని అన్నారు. కార్మికులు ప్రయాణికుల దృష్టిలో ఆలోచించాలన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రతి విషయంలోనూ సానుకూలంగా ఉన్నారని అన్నారు. ఇప్పటికిప్పుడు చర్చకు తాము సిద్ధమని ఆయన పేర్కొన్నారు.

వార్త 2లో

## తెలంగాణలో పెట్టుబడులకు అవకాశం

**నార్వే బృందంతో మంత్రి శ్రీధర బాబు**

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణలో పెట్టుబడుల కోసం నార్వే కంపెనీలకు మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం పలికారు. లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్ రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని మంత్రి వివరించారు. మంత్రి శ్రీధర్ బాబుతో నార్వే ప్రతినిధులు ఈరోజు మంగళవారం సచివాలయంలో భేటీ అయ్యారు. మే ఎలిన్ స్టెనర్ నేతృత్వంలో హై లెవల్ డెలిగేషన్ సమావేశం జరిగింది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై మంత్రితో వారు చర్చించారు. 'తెలంగాణ-నార్వే' ద్వైపాక్షిక సహకారంపై కీలక చర్చలు జరిగాయి. పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్రంలో అనుకూల విధానాలు ఉన్నాయని తెలిపారు. క్లీన్ ఎనర్జీ, గ్రీన్ మాన్యుఫ్యాక్చరింగ్, ఎలక్ట్రిక్ మొబిలిటీ రంగాల్లో భాగస్వామ్య అవకాశాలు



ఉన్నాయని వెల్లడించారు. ఏఐ, ÷-లక్లైమేట్ టెక్, హెల్త్ టెక్ రంగాల్లో కలిసి పని చేసేందుకు రోడ్ మ్యాప్ సిద్ధంగా ఉందని చెప్పుకొచ్చారు. 'తెలంగాణ-నార్వే వర్కింగ్ గ్రూప్' ఏర్పాటు ప్రతిపాదనపై కూడా చర్చించారు. పెట్టుబడులకు తెలంగాణతో కలిసి పనిచేయడానికి నార్వే సిద్ధమని రాయబారి వెల్లడించారు.



2

## తెలంగాణకు పదేళ్లలో కేంద్రం రూ.12 లక్షల కోట్లు

తెలంగాణకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం భారీగా నిధులు ఇచ్చిందని రాష్ట్ర బీజేపీ చీఫ్ ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధికి అవసరమైన మేరకు చేయూతను ఇస్తోందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్లలో తెలంగాణకు కేంద్రం రూ.12 లక్షల కోట్లు ఇచ్చిందన్నారు. అలాగే గత రెండేళ్లలో రూ. లక్ష యాభై వేల కోట్లు రాష్ట్రానికి ఇచ్చిందని ఆయన వివరించారు.

## అబద్ధాలు చెప్పడంలో కెసిఆర్ దిట్ట

**మోటర్లకు మీటర్లపై మండిపడ్డ ఎంపి అర్వింద్**



2

వ్యవసాయ మోటర్లకు కరెంట్ మీటర్లు పెట్టాలని కేంద్రం ఎక్కడా చెప్పలేదని భాజపా ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. సోమవారం జగిత్యాల సభలో కేసీఆర్ చెప్పినవన్నీ కేంద్రం నిధులతో చేసినవేనని చెప్పారు. కేసీఆర్.. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్య శ్రీ బకాయిల చెల్లింపులు చేయలేదు. భూముల ధరలు దేశవ్యాప్తంగా పెరిగాయని భాజపా ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు.

## తెలంగాణలో ఉద్యోగుల బదిలీలకు గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణలో ఉద్యోగుల బదిలీలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బదిలీలపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తూ ప్రభుత్వం జీవో నెంబర్ 38ను విడుదల చేసింది. ఈ బదిలీల పక్రియ మే 1 నుంచి మే 31 వరకు జరగనుంది. ఒకేచోట మూడేళ్లు పనిచేసిన ఉద్యోగుల బదిలీలకు సర్కార్ అనుమతి ఇచ్చింది. నాలుగేళ్లకు మించి ఒకేచోట పోస్టింగ్‌లో ఉండరాదని స్పష్టం చేసింది. భార్యాభర్తలు, దివ్యాంగులు, తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఉద్యోగులకు ముందుగా ప్రాధాన్యం ఉండనుంది. మొత్తం ఉద్యోగులలో 40 శాతానికి మించకుండా మాత్రమే బదిలీలు చేపట్టాలని సర్కార్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. జూన్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా మళ్లీ బదిలీలపై నిషేధం అమల్లోకి రానుంది. బదిలీలను కౌన్సెలింగ్ ద్వారా అత్యంత పారదర్శకంగా చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది.

## ఎందరో ఆత్మబలిదానాలతో తెలంగాణ

**ఏ ఒక్కరి వల్లనో రాలేదు: కడియం**

జనగామ, అక్షరకలం ప్రతినిధి

సకల జనుల పోరాటం, ఎందరో ఆత్మబలిదానాల వల్లే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఏ ఒక్కరి వల్లనో తెలంగాణ ఏర్పడలేదన్నారు. అయితే దీనిని తానే తెచ్చానని కెసిఆర్ చెప్పుకోవడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. వచ్చిన తెలంగాణ కల్వకుంట్ల కుటుంబం పాలైందని విమర్శించారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని అడ్డుపెట్టుకుని కల్వకుంట్ల కుటుంబం మాత్రమే వేల కోట్ల ఆస్తులను కూడబెట్టుకుందని ఆరోపించారు. ఇప్పుడు వాళ్లే నీతులు



మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. 'నేను ఎప్పుడూ తప్పుడు పనులు చేయలేదు. నిజాయితీగా, నిక్కచ్చిగా ఉన్నాను కాబట్టి రాజకీయాలలో నిలబడగలిగాను' అని ఎమ్మెల్యే వెల్లడించారు. అవినీతి, అక్రమాలకు దూరంగా ఉన్నానని.. అందుకే 35 ఏళ్లుగా రాజకీయాలలో కొనసాగుతున్నట్లు ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. గతంలో తప్పుడు పనులు చేసి తలవంపులు తీసుకువచ్చిన వారు చాలా మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సమ్మె ఆలోచన విరమించండి

### చర్చలకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధమే

### ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం వినతి

### విభజనపై ఎంపి తేజస్వీ వ్యాఖ్యలపై చంద్రబాబుకు లేఖ

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

టీజీఎస్ఆర్టీసీ కార్మికులు తలపెట్టిన సమ్మెను వెంటనే విరమించాలని వారికి తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. మీ సమస్యలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కార్మికులకు ఆయన స్పష్టం చేశారు. ఆర్టీసి బలోపేతానికి తాము కృషి చేస్తున్నామని అన్నారు. కార్మికులు ప్రయాణికుల దృష్టిలో ఆలోచించాలన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రతి విషయంలోనూ సానుకూలంగా ఉన్నారని అన్నారు. ఇప్పటికిప్పుడు చర్చకు తాము సిద్ధమని ఆయన పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. తెలంగాణకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఫ్రీ బస్సు వద్దంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేర్కొనడం బాధాకరమన్నారు. హైడ్రాను రద్దు చేస్తామంటే కబ్జాదారులకు మద్దతు ఇవ్వడమేనని మంత్రి పొన్నం అభిప్రాయపడ్డారు. జగిత్యాలలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ భారీ సభను నిర్వహించింది. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణలో రానున్నది తమ ప్రభుత్వమేనని జోస్యం చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే హైడ్రాను రద్దు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ పథకం మహాలక్ష్మి వద్దని మాజీ సీఎం కేసీఆర్ పేర్కొనడం పట్ల పొన్నం తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇదిలావుంటే రాష్ట్ర విభజనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎవరికీ మంచిది కాదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ మేరకు ఏపీ సీఎం చంద్రబాబుకు బహిరంగ లేఖ రాశారు. భాజపా, తెదేపా నేతలు, జనసేన అధినేత వ్యాఖ్యలు సముచితంగా లేవు. రాష్ట్ర విభజన అనుచితంగా జరిగినట్లు చేసే వ్యాఖ్యలు విద్వేషాలు రగిలించేలా ఉన్నాయి. మీరు చొరవ తీసుకుని నేతలకు సర్దిచెప్పాలి. విభజనపై ఎంపీ తేజస్వి వ్యాఖ్యల విషయమై స్పీకర్‌కు లేఖ రాయాలి. ఆ వ్యాఖ్యలను లోక్‌సభ రికార్డుల నుంచి తొలగించేలా చూడాలి. రెండు రాష్ట్రాలు పరస్పర సహకారంతో అభివృద్ధి పథంలో సాగడం తక్షణ అవసరం అని లేఖలో పొన్నం పేర్కొన్నారు. తన వినతిని అర్థం చేసుకుని తగిన విధంగా స్పందిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు.

# అప్పుడు కెసిఆర్‌కు..ఇప్పుడు రేవంత్‌కు ఎటిఎంలా మారిన కాళేశ్వరం ప్రాజెక్ట్

### రేవంత్ రాహువు, కేసీఆర్ కేతువు అంటూ బండి విమర్శలు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సీఎం రేవంత్‌రెడ్డి మాట మార్చారని కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో జరిగిన స్కామ్ రూ.లక్ష కోట్లా? రూ.9వేల కోట్లా? అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబంలో ఒక్కరిపై అయినా ప్రభుత్వం చర్యలు తీసుకుందా అని నిలదీశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రాహువు, కేసీఆర్ కేతువు అంటూ వ్యాఖ్యానించారు. కేసీఆర్, రేవంత్ భాషను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. గతంలో బీఆర్ఎస్‌కు.. ఇప్పుడు కాంగ్రెస్‌కు కాళేశ్వరం ఏటీఎంలా మారిందని కేంద్ర మంత్రి ఆరోపించారు. కేంద్రానికి రేవంత్‌రెడ్డి రాసిన లేఖలో ఏముందని అడిగారు. రూ.9వేల కోట్ల అవినీతిపై దర్యాప్తు జరపాలని సీఎం రేవంత్ అంటున్నారని.. మరి లక్ష కోట్ల స్కామ్ గురించి ఎందుకు లేఖ రాయలేదని ప్రశ్నించారు. రేవంత్ రాసిన లేఖలను కరపత్రాల రూపంలో ఇంటింటికీ పంచుతామన్నారు. మాజీ మంత్రి హరీశ్ రావు ఢిల్లీ టూర్‌పై ఒక్కొక్కరూ ఒక్కోలా మాట్లాడుతున్నారని కేంద్ర మంత్రి తెలిపారు. మహిళలు ఉన్నతస్థాయికి వెళ్లాలన్నదే ప్రధాని మోదీ లక్ష్యమని కేంద్ర మంత్రి తెలిపారు. మహిళా బిల్లును కాంగ్రెస్ అడ్డుకోవడం మూర్ఖత్వమని మండిపడ్డారు. ఇందిరా, సోనియా, ప్రియాంక గాంధీకి పదవులు ఇస్తే మొత్తం మహిళలకు పదవులు వచ్చినట్టు భావిస్తున్నారన్నారు. విపక్షాల కుటుంబాల్లోని మహిళలకు పదవులు వస్తే సరిపోతుందా అని ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు వీగితే.. సీఎం రేవంత్ సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ ప్లేస్‌లో కూర్చోవాలని రేవంత్ రెడ్డి ఆలోచిస్తున్నారంటూ కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. మహిళా బిల్లు వీగిపోవడానికి స్టాలిన్, రేవంత్ రెడ్డినే కారణమని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ ఎప్పటికీ కలవవని.. కలిసి పోటీ చేయమని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.

# మరో సకలజనుల సమ్మెలా ఆర్టీసీ సమ్మె

### ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం ప్రక్రియ ఏదీ

### ఆర్టీసీ జేఏసీ ఛైర్మన్ వెంకన్న వెల్లడి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తాము తలపెట్టిన సమ్మెకు అన్ని ఆర్టీసీ సంఘాలు, ప్రజా సంఘాలు మద్ధతు ప్రకటించాయని ఆర్టీసీ జేఏసీ ఛైర్మన్ వెంకన్న తెలిపారు. సమ్మె నోటీసు ఇచ్చి 41 రోజులవు తున్నా.. ఇప్పటికీ ప్రభుత్వం, యాజమాన్యం చర్చలు జరపకపోవడం విచారకరమన్నారు. ఈ నెల 22 నుంచి తలపెట్టిన సమ్మెపై ఆర్టీసీ జేఏసీ నేతలు మీడియాతో మాట్లాడారు. సమ్మె కొనసాగుతుందని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా సమ్మెపై జోక్యం చేసుకోవాలి. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీన పక్రియ ఇప్పటికీ మొదలుపెట్టలేదు. కాలయాపన కోసమే విలీన కమిటీ వేశారు. నష్టాల్లో ఉన్న మెట్రోను ప్రభుత్వపరం చేయాలని చూస్తున్నారు. ఆర్టీసీని మాత్రం ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఆర్థిక పరిస్థితి బాగాలేకపోతే.. మూసీ అభివృద్ధి ఎలా చేస్తున్నారు.. ఎలక్ట్రికల్ బస్సులతో ఆర్టీసీ ఆస్తులను ప్రైవేట్ పరం చేయాలనే ఆలోచన చేస్తున్నారు. ఆర్టీసీని హైదరాబాద్‌లో లేకుండా చేయాలని ప్రయత్నిస్తున్నారు. ఆర్టీసీ భూములను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేయాలని చూస్తున్నారు. ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ సిబ్బంది కూడా సమ్మెలో పాల్గొనాలి. ఆర్టీసీ సమ్మె.. మరో సకల జనుల సమ్మెగా మారబోతోందని జేఏసీ ఛైర్మన్ వెంకన్న హెచ్చరించారు. సమ్మె ప్రారంభం అవుతున్నా.. ఇప్పటి వరకు ఆర్టీసీ అధికారులు, ప్రభుత్వం మమ్మల్ని చర్చలకు పిలవలేదని.. సమ్మె నివారణ కోసం కనీస చర్యలు తీసుకోవటం లేదన్నారు. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగులను విలీనం చేయాలని అడుగుతున్న పట్టించుకోలేదని.. అధికారంలోని కాంగ్రెస్ పార్టీ.. తన మేనిఫెస్టో లో ఈ అంశాన్ని పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. తప్పని పరిస్థితుల్లోనే సమ్మె చేస్తున్నామన్నారు. ఇవి బస్సులు తీసుకొస్తున్న ప్రభుత్వం.. హైదరాబాద్ డిపోల్లో ఉన్న ఉద్యోగులను జిల్లాలకు పంపే ప్రయత్నం చేస్తుందని.. ఆర్టీసీని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందన్నారు. ఆర్టీసీని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే కుట్రలో భాగంగానే ఇస్తున్నారని విమర్శించారు జేఏసీ చైర్మన్ వెంకన్న. సమ్మె చేయకుండా కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని.. ఎవరు భయపడొద్దని.. కార్మికులు అందరూ సమ్మె చేయడానికీ సిద్ధంగా ఉన్నారంటూ స్పష్టం చేశారాయన. కాలయాపన కోసమే కమిటీ అంటున్నారని.. మెట్రో రైల్ వ్యవస్థను వెంటనే విలీనం చేసిన ప్రభుత్వం.. ఆర్టీసీ విషయంలో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రశ్నించారు.. ప్రభుత్వం పిలిస్తే చర్చలకు వెళ్లటానికి జేఏసీ సిద్ధంగా ఉందని వెల్లడించారు.

# పాలమూరు-రంగారెడ్డిపై అవాస్తవాల ప్రకటన

### 95శాతం ప్రాజెక్టు పూర్తయినట్లు రుజువు చేస్తే రాజీనామా: మంత్రి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు సంబంధించి బీఆర్ఎస్ నేతలకు మంత్రి వాకిటి శ్రీహరి సవాల్ విసిరారు. మంగళవారం మంత్రి మాట్లాడుతూ... పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ 95 శాతం పూర్తి అయినట్లు నిరూపిస్తే స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేస్తానని అన్నారు. నిరూపిస్తే ఇక్కడి నుంచి వెళ్లి ఇప్పుడే రాజీనామాకు సిద్ధమని మంత్రి స్పష్టం చేశారు. అంతేకాదు రాజకీయాలకు దూరంగా ఉంటానని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ఇంకా భ్రమల్లో ఉన్నారని.. ఆయన మాటలకు విశ్వసనీయత లేదని మంత్రి వ్యాఖ్యానించారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై పూర్తి విశ్వాసం ఉందని మంత్రి తెలిపారు. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనమని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

# ఔను ..లాయర్లతో మాట్లాడడానికే ఢిల్లీ వెళ్లా

### కెసిఆర్ స్థాయి ఏంటో ప్రజలకు తెలుసు

### హుందాగా మాట్లాడడం నేర్చుకుంటే మంచిది

### కావాలనే కెసిఆర్ సభరోజు సభ పెట్టారు

### కురచ బుద్ధి చాటుకున్న రేవంత్ రెడ్డి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ సూచన మేరకే ఢిల్లీ వెళ్లి లాయర్లను కలిసినట్లు మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సీఎం పెట్టే అక్రమ కేసులను ఎదుర్కొనేందుకే అక్కడి లాయర్లతో మాట్లాడినట్లు చెప్పారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. కాళేశ్వరం కేసులపై సీనియర్ లాయర్లతో చర్చించేందుకు వెళ్లినట్లు చెప్పారు. ఓటుకు నోటు కేసు కూడా రేపు సుప్రీంకోర్టులో విచారణకు రానుంది. ఆ కేసు గురించి కూడా న్యాయవాదులతో చర్చించాం అన్నారు. ఈ కేసులో అప్పటి ముఖ్యమంత్రి, హోం మంత్రి కూడా ఇంప్లీడ్ అయ్యారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక హోంశాఖ తరఫున అనామక లాయర్‌ను పెట్టారు. నిందితుల తరఫున పేరు మోసిన లాయర్ ముకుల్ రోహత్గీని పెట్టుకున్నారు. రేపటి విచారణలో ముద్దాయిగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నారు. గత నాలుగున్నరేళ్లుగా ఆయన స్టే మీద ఉన్నారు. రేవంత్‌రెడ్డి ఢిల్లీలో రాత్రి రాహుల్‌గాంధీతో, ఉదయం భాజపా వాళ్లతో తిరిగారు. కేసీఆర్ నిన్న బయటికి వచ్చినందుకే రెండో విడత రైతు భరోసా విడుదల చేశారు. పంట పెట్టుబడిగా ఇవ్వాల్సింది.. పంట చేతికి వచ్చాక వేశారు. కాళేశ్వరం మొత్తం కూలిపోయిందని ఇన్నాళ్లు దుష్ప్రచారం చేశారని హరీశ్‌రావు అన్నారు. నేను ఢిల్లీ వెళ్తే సీఎంవో నుంచి లీకులు ఇచ్చారు. విషయం లేనివారే ఇలాంటి ప్రచారాలు చేస్తారు. నా ఢిల్లీ పర్యటనలో ఎలాంటి దాపరికం లేదు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచే ఢిల్లీకి వెళ్లా. ఫిరాయింపుల కేసుపై చర్చించేందుకే ఢిల్లీ వెళ్లాం' అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ కుట్రలను ఎదుర్కోవడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు మాజీ మంత్రి హరీశ్ రావు వెల్లడించారు.జగిత్యాలలో బీఆర్ఎస్ సభ సమయానికే కాంగ్రెస్ సభ పెట్టడంపై మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లుందని సెటైర్లు వేశారు. కేసీఆర్ స్థాయి ఏంటో, రేవంత్ స్థాయి ఏంటో ప్రజలకు తెలుసన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ వైపే ఉన్నారన్నారు. జగిత్యాల సభలో కేసీఆర్ హుందాగా మాట్లాడారని తెలిపారు. నిన్నటి సభలో రేవంత్ పేరును కేసీఆర్ లేవనెత్తారా అని ప్రశ్నించారు. కానీ రేవంత్ పదేపదే క ఎసిఆర్ పేరు ఎత్తడం, ఆయనకున్న భయాన్ని గుర్తు చేసిందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ ఇప్పటికైనా హుందాగా మాట్లాడితే వచ్చే ఎన్నికల్లో కనీసం డిపాజిట్లయినా దక్కుతాయని మాజీ మంత్రి హితవుపలికారు. మిగిలిన రెండున్నరేళ్లయినా మంచి పాలన అందించాలని సూచించారు.కేసీఆర్ సభకు పోటీగా సీఎం రేవంత్ రెడ్డి నిన్న సభ పెట్టి తన కురచ బుద్ధి బయట పెట్టుకున్నాడని విమర్శించారు. జగిత్యాలలో కేసీఆర్ సభను ముందుగానే నిర్ణయించామని.. కానీ సంకుచిత మనస్తత్వంతో రేవంత్ రెడ్డి పోటీగా సభ పెట్టారని అన్నారు. కేసీఆర్ మాట్లాడే సమయానికి మైక్ పట్టుకున్నాడని విమర్శించారు. పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లుగా రేవంత్ రెడ్డి తీరు ఉందని ఎద్దేవా చేశారు. సోషల్‌మీడియాలో కేసీఆర్ ప్రసంగాన్ని 36లక్షల మంది లైవ్ చూశారని హరీశ్‌రావు తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని కనీసం 4 లక్షల మంది కూడా చూడలేదని అన్నారు. కాంగ్రెస్ అఫిషియల్ సైట్‌లో కేవలం 54 మంది చూశారని పేర్కొన్నారు. రేవంత్ స్థాయి ప్రజలకు అర్థమైందని అన్నారు. ఇప్పటికైనా నీ స్థాయి తెలుసుకో అని రేవంత్ రెడ్డికి హితవు పలికారు. కేసీఆర్ ప్రసంగం అంతా హుందాగా ఉందని హరీశ్‌రావు తెలిపారు. కేసీఆర్ రేవంత్ రెడ్డి పేరు కూడా తీయలేదని పేర్కొన్నారు. కానీ రేవంత్ రెడ్డి ఎంతో ఫ్రస్టేషన్‌తో మాట్లాడారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రసంగం స్ట్రీట్ మెన్ కంటే ఘోరంగా ఉందని విమర్శించారు. రేవంత్ రెడ్డి స్పీచ్‌ను ప్రజలు చూడలేదంటేనే స్టేట్ మూడ్ తెలిసిపోయిందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ సూచనలు పాటించి.. రెండున్నరేళ్లలోనైనా సరిగ్గా పనిచేస్తే కనీసం డిపాజిట్లు అయినా దక్కుతాయని అన్నారు. కేసీఆర్ వ్యాఖ్యలను బాధ్యతగా తీసుకుంటే బాగుంటుందని అన్నారు.

# తెలంగాణకు పదేళ్లలో కేంద్రం రూ.12 లక్షల కోట్లు

### రాష్ట్ర బీజేపీ చీఫ్ ఎన్. రాంచందర్ రావు వెల్లడి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం భారీగా నిధులు ఇచ్చిందని రాష్ట్ర బీజేపీ చీఫ్ ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధికి అవసరమైన మేరకు చేయూతను ఇస్తోందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్లలో తెలంగాణకు కేంద్రం రూ.12 లక్షల కోట్లు ఇచ్చిందన్నారు. అలాగే గత రెండేళ్లలో రూ. లక్ష యాభై వేల కోట్లు రాష్ట్రానికి ఇచ్చిందని ఆయన వివరించారు. దీనిపై తాను చర్చకు సిద్ధమని ప్రకటించారు. అందుకు మీరు సిద్ధమా అంటూ.. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు సవాల్ విసిరారు. ఈ అంశంపై మీరు ఇద్దరు ఎక్కడికి వచ్చినా తాను చర్చకు సిద్ధమన్నారు. ఈ సవాల్‌ను స్వీకరించి చెబితే తాను సైతం చర్చకు సిద్ధమని కుండబద్ధలు కొడతానన్నారు. దేశ రాజధాని ఢిల్లీకి వచ్చి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తమ వద్ద రాయబారాలు నడపడం లేదని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లి.. ఆ పార్టీ నేతల వద్ద మోకరిల్లుతున్నారని వ్యంగ్యంగా అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ మొత్తం సీబీఐకి ఇవ్వమంటే.. నాణ్యత లేని బ్యారేజీలను మాత్రమే సీబీఐకి అప్పగించారంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిని ఈ సందర్భంగా ఎండగట్టారు. దీనిని కాళేశ్వరం మొత్తం మీద సీబీఐ విచారణ అంటే ఎలా? అంటూ ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మోటార్లకు మీటర్లు కాదు.. గత పదేళ్లలో టీఆర్ఎస్, రెండేళ్లలో కాంగ్రెస్ అక్రమ మీటర్లు వేసి రూ. లక్షల కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ఎదుగుదలను అడ్డుకునేందుకే సీఎం రేవంత్ రెడ్డి, కేసీఆర్‌లు సమావేశాలు పెట్టినట్లుగా ఉందని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు పేర్కొన్నారు.

# అబద్దాలు చెప్పడంలో కెసిఆర్ దిట్ట

### మోటర్లకు మీటర్లపై మండిపడ్డ ఎంపి అర్వింద్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

వ్యవసాయ మోటర్లకు కరెంట్ మీటర్లు పెట్టాలని కేంద్రం ఎక్కడా చెప్పలేదని భాజపా ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. సోమవారం జగిత్యాల సభలో కేసీఆర్ చెప్పినవన్నీ కేంద్రం నిధులతో చేసినవేనని చెప్పారు. కేసీఆర్.. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిల చెల్లింపులు చేయలేదు. భూముల ధరలు దేశవ్యాప్తంగా పెరిగాయని భాజపా ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. 72 ఏళ్ల వయసులోనూ కేసీఆర్ పచ్చి అబద్ధాలు మాట్లాడారని విమర్శించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన హయాంలోనే సివిల్ సప్లయ్‌లో అక్రమాలు ప్రారంభమయ్యాయి. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆనాటి నుంచి కేసీఆర్ కోవర్టు. ఆయన పేరుకే కాంగ్రెస్.. నిజానికి బీఆర్ఎస్ కార్యకర్త అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సివిల్ సప్లయ్‌లో అక్రమాలను ఉత్తమ్ కొనసాగిస్తున్నారు. కేంద్రం తీసుకొచ్చిన బిల్లులో కరెంట్ మీటర్ అనేది లేనేలేదు. రైతుల వద్ద కరెంట్ బిల్లు వసూలు చేయాలని కేంద్రం ఎక్కడా చెప్పలేదు. ఆదివాసీలకు పోడు భూములకు పట్టాలు ఇస్తానని కేసీఆర్ హామీ ఇచ్చారు. ఆదిలాబాద్‌లో పోడు భూముల పట్టాలు అడిగిన మహిళలపై దౌర్జన్యాలు చేయించారు. తెలంగాణలో రైతులను ఆదుకోలేదు కానీ, పంజాబ్‌కు వెళ్లి చెక్కులు ఇచ్చి వచ్చారని అర్వింద్ విమర్శించారు.

# తమిళనాడు తీరప్రాంతానికి వర్షహెచ్చరిక

చెన్నై,

తమిళనాడు రాష్ట్రంలోని దక్షిణ జిల్లాల తీరప్రాంతాల్లో మోస్తరు వర్షం కురిసే అవకాశముంది. ఈ మేరకు చెన్నై ప్రాంతీయ వాతావరణ పరిశోధన కేంద్రం విడుదల చేసిన ప్రకటనలో వివరాలిలా ఉన్నాయి... ఉత్తర కర్ణాటక నుంచి రాష్ట్రం మీదుగా మన్నార్‌వలైకుడ వరకు ఉపరితల ఆవర్తనం నెలకొంది. ఈ కారణం గా, పశ్చిమ కనుమల సరిహద్దు జిల్లాలు, దక్షిణ జిల్లాల సముద్రతీరప్రాంతాల్లో మంగళ, బుధవారా ల్లో మోస్తరు వర్షం కురిసే అవకాశముంది. తూణరాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలు, పుదుచ్చేరి, కారైక్కాల్ ప్రాంతాల్లో పొడి వాతావరణం నెలకొంటుంది. రాష్ట్రంలోని అంతర్ జిల్లాల్లో ఈ నెల 23వ తేది వరకు ఉష్ణోగ్రతలు 3 డిగ్రీల వరకు పెరిగే అవకాశముంది. రాజధాని నగరం చెన్నైలో రానున్న 48 గంటల వరకు ఆకాశం మేఘావృతంగా ఉంటూ గరిష్ట ఉష్ణోగ్రత 37 డిగ్రీలు, కనిష్ట ఉష్ణోగ్రత 27 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే అవకాశముందని వాతావరణ కేంద్రం తెలిపింది.

# అబద్దాలు చెప్పడంలో కేసీఆర్

### పదేళ్లలో అబద్దాలతోనే పాలన చేశారు

### బిఆర్ఎస్‌లో ఇప్పుడు పంపకాల పంచాయితీ

### రబీ ధాన్యంసేకరణపై అధికారులతో కోమటిరెడ్డి సమీక్ష

నల్గొండ,

అబద్దాలు చెప్పడంలో కేసీఆర్‌ను మించినోళ్లు లేరని, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శలు చేశారు. కేసీఆర్ గతంలో దళితుడిని సీఎం చేస్తాం.. ఇంటికో ఉద్యోగం ఇస్తాం.. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ బీఆర్ఎస్ అధికారంలోకి ఉన్న పదేండ్లలో హామీలు అమలు చేయలేదని విమర్శించారు. అబద్దాలు చెప్పి మోసం చేయడం కెసిఆర్ నైజం అని మంత్రి ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడో విచ్చిన్నమైందని.. ఆ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం కల్ల అని అన్నారు. కేసీఆర్ ఫ్యామిలీలో పంపకాల కోసం అధిపత్య పోరు జరుగుతుందన్నారు. ఫ్యామిలీ టెన్షన్స్‌తో కేసీఆర్ ఫ్రస్టేషన్లో ఉన్నారని.. అందుకే జగిత్యాల సభలో నోటికి వచ్చినట్లు మాట్లాడారని అన్నారు. కేసీఆర్ ఫస్ట్ ఆయన ఇల్లు చక్కదిద్దుకోవాలని ఆ తర్వాత పార్టీ పునర్నిర్మాణం గురించి ఆలోచించాలని సూచించారు. జీవన్ రెడ్డి లాంటి సీనియర్ లీడర్ బీఆర్ఎస్ పార్టీలో చేరడం సరైన నిర్ణయం కాదని అభిప్రాయపడ్డారు. 2039 వరకు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందని జోస్యం చెప్పారు. జగిత్యాలలో బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తూర్పారబట్టారు. ఈ క్రమంలో కెసిఆర్





ప్రసంగంపై మంత్రి దుయ్యబట్టారు. తెల్లారితే కొందరు నా చావు కోరుకుంటున్నారంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి స్పందించారు. నా చావు కోరుకుంటున్నారని కేసీఆర్ అనడం సరికాదని.. మేమెప్పుడు ఆయన చావుని కోరుకోలేదన్నారు. బీఆర్ఎస్ నాయకులే సీఎం రేవంత్ రెడ్డిని ఇష్టానురంగా ఏకవచనంతో మాట్లాడుతున్నారని.. జనం మార్పు కోరుకుని ప్రజా ప్రభుత్వాన్ని గెలిపిస్తే ఉక్రోషంతో ఊగిపోతున్నారని విమర్శించారు. పదేండ్లలో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని.. చివరకు ఔటర్ రింగ్ రోడ్డుని కూడా అమ్మేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతటి దీన స్థితిలోకి రాష్ట్రాన్ని నెట్టేసి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోవాలని జీవన్ రెడ్డి ఎందుకు నినాదాలు చేశారు..? పేదలకు రేషన్ కార్డులు ఇచ్చినందుకా.. ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నందుకా.. ఎందుకు రేవంత్ ప్రభుత్వం పోవాలని ప్రశ్నించారు. ఇకపోతే రబీ ధాన్యం సేకరణపై అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమీక్ష నిర్వహించారు. యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోళ్లు పెంచాలని ఆదేశించారు. అన్ని కేంద్రాలకు అవసరమైన లారీలు ఇవ్వాలని.. రాత్రి, పగలు ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు పంపాలని పేర్కొన్నారు. ధాన్యం ఎక్కువ వచ్చే గ్రామాలకు ఎక్కువ లారీలు పంపాలి. రోడ్లపై ధాన్యం పోయకుండా స్కూళ్లు, ఫంక్షన్ హాళ్ల వద్ద కేంద్రం పెట్టాలి. గత ప్రభుత్వ హయాంలో పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు. కొత్త రేషన్ కార్డులు ఇచ్చి 3.78 కోట్ల మందికి సన్న బియ్యం ఇస్తున్నాం. కేసీఆర్, రేవంత్‌రెడ్డి, కోమటిరెడ్డితినే బియ్యమే పేదలకు పంపిణీ చేస్తున్నాం. పదేళ్లలో అప్పులు చేసి వెళ్లి.. ఒకేసారి బంగారు తెలంగాణ చేయాలంటే సాధ్యమేనా.. అని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో ధాన్యం నిల్వల విషయంలో రూ.11 వేల కోట్ల కుంభకోణం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కొంత మేర ధాన్యం రికవరీ చేయించాం. నల్గొండ జిల్లాలో క్రిమినల్ కేసులు నమోదయ్యాయని మంత్రి తెలిపారు.

# గీతం యూనివర్సిటీలో జనగణన-- 2027 తొలి దశ శిక్షణ విజయవంతంగా ముగింపు

-ఎన్యూమరేటర్లకు సమగ్ర శిక్షణ -- ఖచ్చితమైన డేటా సేకరణపై అధికారుల దిశానిర్దేశం

-- ముఖ్య అతిథిగా రమాదేవి హాజరై జనగణన ప్రాముఖ్యతపై అవగాహన

సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..





రుద్రారంలోని గీతం యూనివర్సిటీ వేదికగా నిర్వహించిన భారత జనగణన--2027 (మొదటి దశ) ఎన్యూమరేటర్లు,సూపర్‌వైజర్ల మూడు రోజుల శిక్షణ కార్యక్రమం మంగళవారం విజయవంతంగా ముగిసింది. ఏప్రిల్ 18, 20, 21 తేదీల్లో జరిగిన ఈ శిక్షణలో గణనదారులు పాటించాల్సిన విధానాలు, క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమగ్ర అవగాహన కల్పించారు.శిక్షణ ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర జనగణన అధికారి సంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ రామదేవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ...దేశాభివృద్ధిలో జనగణనకు కీలక స్థానం ఉందన్నారు. ఖచ్చితమైన, నిష్పక్షపాత సమాచార సేకరణకు ఎన్యూమరేటర్లు కట్టుబడి పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్టాటిస్టికల్ ఇన్వెస్టిగేటర్ గ్రేడ్--2 సుమిత్ర, స్టాటిస్టికల్ ఆఫీసర్ గీతా, డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ ఇంద్రసేనారెడ్డి,చార్జ్ ఆఫీసర్ మున్సిపల్ కమిషనర్ వెంకట్ కిషన్ రావు,అసిస్టెంట్ చార్జ్ ఆఫీసర్ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.మాస్టర్ ట్రైనర్లు అమరేందర్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, ఫీల్డ్ ట్రైనర్లు ప్రసాద్,రామానుజం శిక్షణార్థులకు హౌస్ లిస్టింగ్ ఆపరేషన్స్ (హెచ్‌ఎల్ ఓ ) మొబైల్ యాప్ వినియోగం, సాంకేతిక విధానాలపై ప్రాక్టికల్ శిక్షణ అందించారు.అదేవిధంగా క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సవాళ్లను ఎలా ఎదుర్కోవాలో వివరించారు.శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సిబ్బందిని అధికారులు అభినందించారు.ఈ కార్యక్రమంలో సుందరరావు, భాస్కర్ దేశ్,శంకర్ రావు తదితర మున్సిపల్ సిబ్బంది,సూపర్‌వైజర్లు,ఎన్యూమరేటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చివరగా జాతీయ గీతాలాపనతో మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ముగిసింది.

# జనాభా దామాషా ప్రకారం స్థానిక, పార్టీ పదవులలో అవకాశాలు కల్పించాలి..

## మెదక్ పార్లమెంట్ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్..

## సంగారెడ్డి లో కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అఫైర్స్ సమావేశం..

## మంత్రులు దామోదర, కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొన్న నీలం...

సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..



రాబోయే స్థానిక ఎన్నికలు, కాంగ్రెస్ పార్టీ పదవులలో జనాభా ప్రాతిపదికన అవకాశాలు కల్పించాలని, సామాజిక న్యాయం పాటించినప్పుడే పార్టీకి క్షేత్రస్థాయిలో తిరుగులేని విజయం లభిస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ స్పష్టం చేశారు. మంగళవారం సంగారెడ్డి పట్టణంలోని రెడ్లాస్ హోటల్ లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి సమక్షంలో జరిగిన ఈ భేటీలో జిల్లా రాజకీయ పరిణామాలు, ఎన్నికల వ్యూహాలపై కీలక చర్చ జరిగింది. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ, ఏ సామాజిక వర్గానికైనా వారి జనాభా దామాషా ప్రకారం రాజకీయ ప్రాధాన్యత కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ముఖ్యంగా వెనుకబడిన వర్గాల ఆకాంక్షలను గౌరవిస్తూ టిక్కెట్ల పంపిణీ జరగాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో పార్టీని బలోపేతం చేసేందుకు తాము శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని, కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు దక్కాలని ఆయన కోరారు. మంత్రులు దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ పార్టీ లో వర్గపోరు లేనప్పుడే పార్టీకి లాభం జరుగుతుందని అన్నారు, అందరినీ కలుపుకొని పార్టీని విజయపథంలో నడిపిస్తామని నేతలకు భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో పటాన్చెరు ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, గ్రంధాలయ చైర్మన్ ఆంజనేయులు, టీపీసీసీ ఉపాధ్యక్షులు శశికళ యాదవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చిన్న ముదిరాజ్, టోపాజీ అనంత కిషన్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు కాట సుధా, కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

# పర్యావరణ సంరక్షణే లక్ష్యం -- జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

## అంతర్జాతీయమదర్ ఎర్త్ డే సందర్భంగా గోడ పత్రిక ఆవిష్కరణ

సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..



అంతర్జాతీయ మదర్ ఎర్త్ డే పక్షాన్ని పురస్కరించుకుని, “99 రోజుల ప్రజా పాలన” కార్యక్రమంలో భాగంగా నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో రూపొందించిన గోడ పత్రికను మంగళవారం కలెక్ట్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ పాండుతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. “భూమిని కాపాడుకుందాం”, “ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిద్దాం”, “పచ్చదనం పెంచుదాం” వంటి నినాదాల ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రకృతి సంపదను సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించగలమని తెలిపారు.అలాగే, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, చెట్ల పెంపకం చేపట్టడం, నీటి వనరులను సంరక్షించడం వంటి చర్యలను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలలు, యువత పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.అందరూ కలిసికట్టుగా కృషి చేస్తేనే భూమి సంరక్షణ సాధ్యమవుతుందని, పర్యావరణ హిత చర్యలను నిరంతరం కొనసాగించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాండు, చీ+జ జిల్లా సమన్వయ కర్త మాధవ రెడ్డి, గా+ఖీ సెక్రటరీ శ్రీనివాస్ అధికారులు పాల్గొన్నారు.

# భూ రికార్డుల్లో 'సువర్ణాధ్యాయం'!

## కూసుమంచిలో సర్వే మ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్..

## రాష్ట్రంలో కొత్త శకం

## భూధార్‌తో రైతు హక్కుకు శాశ్వత భరోసా.. పాలేరు గడ్డపై సంస్కరణల జెండా

## ఐదు జిల్లాల్లో ప్రయోగాత్మకంగా 'భూభారతి' అమలుకు మంత్రి పొంగులేటి అంకురార్పణ

అక్షర కలం/ పాలేరు:

కూసుమంచి: తెలంగాణ రెవెన్యూ చరిత్రలో మంగళవారం ఒక చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. ఏళ్ల తరబడి రైతులను వేధిస్తున్న భూ తగాదాలకు చరమగీతం పాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'సర్వే మ్యాప్ ఆధారిత రిజిస్ట్రేషన్' ప్రక్రియ పట్టాలెక్కింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తన సొంత నియోజకవర్గమైన పాలేరులోని కుసుమంచి మండలం నుంచి ఈ విప్లవాత్మక మార్పుకు అంకురార్పణ చేశారు. రైతు జీవితం భూమితో ముడిపడి ఉందని, ఆ హక్కుకు సర్వే మ్యాప్ మరియు భూధార్‌తో రక్షణ కల్పించినప్పుడే రైతు కుటుంబానికి భవిష్యత్తుపై నమ్మకం కలుగుతుందని మంత్రి ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

### మ్యాప్ ఉంటేనే రిజిస్ట్రేషన్.. వివాదాలకు శాశ్వత చెక్

గతంలో రిజిస్ట్రేషన్ అంటే కేవలం కాగితాల మీద రాసుకునే దస్తావేజులు మాత్రమే ఉండేవి. దీనివల్ల సరిహద్దు వివాదాలు తలెత్తి రైతులు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ 'భూభారతి' చట్టం ద్వారా రిజిస్ట్రేషన్ సమయంలో ఆ భూమికి సంబంధించిన స్పష్టమైన సర్వే మ్యాప్ (ఎల్ పి ఎం) ఉండటాన్ని ప్రభుత్వం తప్పనిసరి చేసింది. ఇందులో భాగంగా కూసుమంచి మండలం గట్టు సింగారం గ్రామంలోని సర్వే నంబర్ 156/ఇ/1 లో గల ఒక ఎకరా నాలుగు గుంటల భూమికి సంబంధించి రాష్ట్రంలోనే తొలి 'మ్యాప్ ఆధారిత' రిజిస్ట్రేషన్ జరిగింది. నేలకొండపల్లి మండలం మోటాపురం గ్రామానికి చెందిన రైతు భాగం కిషన్ రావు తన భూమిని, అదే గ్రామానికి చెందిన కట్టా వెంకటేశ్వరరావుకు విక్రయించగా.. తహసీల్దార్ కార్యాలయంలో భూమి హద్దులతో కూడిన మ్యాప్‌ను జతచేసి ప్రక్రియను పూర్తి చేశారు. దీనివల్ల భవిష్యత్తులో పొరుగు రైతులతో వచ్చే సరిహద్దు తగాదాలకు ఇకపై తావుండదు.



### - భూమికి విశిష్ట గుర్తింపు.. 'భూధార్'తో పక్కా భద్రత

మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్టే, ఇకపై ప్రతి భూకమతానికి ఒక విశిష్టమైన 'భూధార్' నెంబర్‌ను ప్రభుత్వం కేటాయిస్తోంది. కూసుమంచిలో జరిగిన ఈ చారిత్రక రిజిస్ట్రేషన్‌కు '795+జఇణజఖూజీ7ఎ0' అనే భూధార్ సంఖ్యను (భూ కమత పటము-1) కేటాయించారు. దీనివల్ల భూమి యజమాని వివరాలు, విస్తీర్ణంపై ఎలాంటి సందేహాలకు తావుండదు. యాజమాన్య హక్కులను శాశ్వతంగా నిర్ధారించడమే కాకుండా, ఎవరైనా స్వచ్ఛందంగా తమ ఆస్తుల సర్వే సర్టిఫికేట్ పొందాలనుకుంటే కూడా దరఖాస్తు చేసుకునే వీలును ప్రభుత్వం కల్పించింది. ఈ విధానం ద్వారా భూ వ్యవహారాల్లో పూర్తిస్థాయి పారదర్శకత వస్తుందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.

### - ఐదు జిల్లాల్లో పైలట్ ప్రాజెక్ట్.. దేశానికే దిక్సూచి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ల్యాండ్, సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకువస్తూ రూపొందించిన 'ఇంటిగ్రేటెడ్ భూభారతి' పోర్టల్‌ను ఈ నెల 2వ తేదీ నుంచి ఐదు జిల్లాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. ఖమ్మం జిల్లాలోని కూసుమంచి మండలంతో పాటు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట, నారాయణపేట జిల్లా కొస్గి, రంగారెడ్డి జిల్లా ఆమన్‌గల్, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండలాల్లో ఈ కొత్త నిబంధనలు అమలులోకి వచ్చాయి. పాతకాలపు గొలుసు సర్వేలకు స్వస్తి పలికి, అత్యాధునిక 'రోవర్ల' సహాయంతో కచ్చితమైన కొలతలు తీస్తున్నారు. ఈ వినూత్న విధానం త్వరలోనే దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలవనుందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

# భద్రగిరి మార్ట్ సృష్టి పై ప్రశంసల జల్లు

ఐటీడీఏ పిఓకు.సీనియర్ ఐఏఎస్ అధికారినిశాంతికుమారిఅభినందనలు

అక్షర కలం / భద్రాచలం



భద్రాచలం పట్టణంలో ఏర్పాటు చేసిన భద్రగిరి మార్ట్ ఎంతో ప్రయోజనకరమని దీని ఏర్పాటులో విశేషంగా కృషి చేసిన భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ ఐఏఎస్ అభినందనీయులని మెచ్చుకుంటూ వైస్ చైర్‌పర్సన్ మరియు డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎం.సి.ఆర్ హెచ్.ఆర్.డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ ఐటీడీఏ పీవో రాహుల్ కు ప్రశంసా పత్రం పంపించారు.భద్రాద్రి మార్ట్ చేస్తున్న ప్రశంసనీయమైన కృషినినేనుఈపత్రంద్వారాఅభినందిస్తున్నట్లు తెలిపారు.స్థానిక గిరిజన ఉత్పత్తులకు విలువను జోడించి, బ్రాండింగ్ కల్పించి, భద్రగిరి మార్ట్ ద్వారా మార్కెట్ సౌకర్యాలనుకల్పించడంలో మీ చొరవ నిజంగా అభినందనీయం అన్నారు.ఈ ప్రయత్నం గిరిజన వర్గాల ఆదాయాన్ని పెంచడమే కాకుండా, వారి ఉత్పత్తులను విస్తృతమార్కెట్‌లతోఅనుసంధానించడం ద్వారా వారిని సాధికారులను చేస్తుందని మరియు సమగ్ర అభివృద్ధికిఇదిఎంతోతోడ్పడుతుందని నేను నమ్ముతున్నట్లు ఆ ప్రశంస పత్రంలో పేర్కొన్నారు.

## శ్రీ ఆత్మ రామచంద్ర స్వామి వారి కళ్యాణం సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్,,తెల్లం.వెంకట్రావు,

అక్షర కలం / భద్రాచలం

మంగళవారం రోజున దుమ్ముగూడెం మండలంలో శ్రీ ఆత్మ రామచంద్ర స్వామివారితిరుకళ్యాణమహోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కల్యాణ వేడుకను తిలకించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మండల నాయకులు,గ్రామస్తులతో కలిసి శ్రీ ఆత్మ రామచంద్ర స్వామి వారు, శ్రీ సీతాలక్ష్మి స్వామిఅమ్మవార్ల కళ్యాణ వేడుకలో పూజలు చేసి ప్రజాలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతోఉండాలనిమనసారా కోరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు,కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు,గ్రామస్తులు ,ఆలయకమిటీసభ్యులుతదితరులు పాల్గొన్నారు.



# మహిళా బిల్లు వీగడానికి కాంగ్రెస్ కారణం

## రాహుల్ తీరుపై మండిపడ్డ ఎంపి అరుణ

మహబూబ్‌నగర్,

లోక్‌సభలో ఇటీవలే మహిళల రిజర్వేషన్ బిల్లు వీగిపోవడానికి కాంగ్రెస్ ప్రధాన ముద్దాయి అని మాజీ మంత్రి, బీజేపీ ఎంపీ డీకే అరుణ అన్నారు. విపక్షాలతో కలసి మహిళా బిల్లును అడ్డుకుని సాధించేదేంటని అన్నారు. బిల్లు వీగిపోవడంతో అధికార ఎన్డీయే పార్టీలు.. ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నాయి. ప్రతిపక్ష పార్టీలకు మహిళలు అంటే చిన్నచూపని, చట్టసభల్లోకి మహిళలు రావడం అంటే ఇష్టం లేదంటూ ఎన్డీయే పార్టీల నేతలు ఆరోపిస్తున్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా విపక్షాలు కుట్రపూరితంగా అడ్డుకున్నాయని ఎంపీ డీకే అరుణ తెలిపారు. దేశాన్ని ఉత్తర, దక్షిణ భారతదేశం పేరుతో విడగొట్టే చర్యలకు పూనుకుంటున్నాయని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ పార్లమెంటులో హుందాగా వ్యవహరించలేదని, మహిళా రిజర్వేషన్ వల్ల ప్రధాని మోదీకి మంచి పేరు వస్తుందనే అడ్డుకున్నారంటూ ఎంపీ అరుణ మండిపడ్డారు. 'రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కింది. మహిళలను అవమానపరిచిన కాంగ్రెస్ పార్టీకి సమయం వచ్చినప్పుడు బుద్ధిచెప్పాలి. జీడీపీ ప్రకారం డీలిమిటేషన్ చేయాలంటున్న సీఎం రేవంత్ రెడ్డి.. హైదరాబాద్‌లో అధికంగా సీట్లు పెరగాలనే ఉద్దేశమా అని అన్నారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందనేది కేవలం అపోహనే అన్నారు. ఈనెల 24న గవర్నర్ శివప్రతాప్ శుక్లా మహబూబ్ నగర్‌లో పర్యటించనున్నారు. 'ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్'లో గెలుపొందిన క్రీడాకారులకు గవర్నర్ బహుమతులు ప్రదానం చేస్తారు' అని ఎంపీ అరుణ వెల్లడించారు. ఆయన పర్యటనకు ప్రజలు హాజరు కావాలన్నారు.

# రీల్స్ మోజులో బిల్డంగ్‌పై నుంచి పడ్డ బాలుడు

## చికిత్స పొందుతూ మృతి

హైదరాబాద్,

గంటలు తరబడి రీల్స్ స్క్రోల్ చేస్తూ టైం వేస్ట్ చేసేవారు కొందరైతే... రీల్స్ కోసం రిస్క్ చేసి ప్రాణాల మీదకు తెచుకునేవారు మరికొందరు. రీల్స్ కోసం రిస్క్ చేసి మరో బాలుడు ప్రాణాలు వదిలాడు.హైదరాబాద్ లో దారుణం జరిగింది. సోషల్ మీడియాలో రీల్స్ చేస్తూ బిల్డింగ్ పై నుంచి జారిపడి బాలుడు మృతి చెందాడు. ఏప్రిల్ 5న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి... హైదరాబాద్ లోని నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లాపూర్ గాంధీ బొమ్మ బస్తీకి చెందిన 14 ఏళ్ళ బాలుడు మితున్ రీల్స్ చేస్తూ బిల్డింగ్ పైనుంచి పడి మృతి చెందాడు. ఏప్రిల్ 5న జరిగిన ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ మిథున్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రెండు రోజుల క్రితం మృతి చెందాడు. మితున్ బిల్డింగ్ మీద నుంచి కిందపడుతున్న దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డయ్యాయి. బాలుడి మృతదేహాన్ని బీహార్ కు తరలిస్తున్నారు బంధువులు. మితున్ మృతితో అతని కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఎంపిటిసి, జడ్పిటిసిలకు సిద్ధం కండి

## కాంగ్రెస్ కార్యకర్తలకు దామోదర సూచన

సంగారెడ్డి,

:ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని పార్టీ నేతలకు మంత్రి దామోదర రాజనర్సింహ పిలుపునిచ్చారు. సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశానికి మంత్రి దామోదర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నాయకుల్లో వర్గపోరు ఉంటే పార్టీకి నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పదవిని అనుభవించాలని మంత్రి అన్నారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గాల పునర్విభజన ఉన్నా లేకున్నా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని మంత్రి తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బలమని.. కార్యకర్తలే ధైర్యం, స్థైర్యమని స్పష్టం చేశారు. ప్రస్తుత రాజకీయాల్లో సిద్ధాంతాలు, విశ్వాసం తక్కువని... అవకాశవాదం ఎక్కువన్నారు. ఎప్పుడూ శత్రువుని తక్కువ అంచనా వేయకూడదని సూచించారు. 70 వేల ఉద్యోగాలను ప్రభుత్వం ఇప్పటికే భర్తీ చేసిందని వెల్లడించారు. ఆరోగ్య శాఖలో ఇంకో 3 నెలల్లో మొత్తం 20 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇస్తున్న సన్నబియ్యం పథకం దేశంలో ఎక్కడా లేదని దామోదర రాజనర్సింహ అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి పౌరుడికి డిజిటల్ హెల్త్ కార్డులు పంపిణీ చేస్తామని చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదని అన్నారు. 200 కోట్ల రూపాయల అభివృద్ధి పనులతో సింగూరు ప్రాజెక్ట్‌ను టూరిజం స్పాట్‌గా మారుస్తామని మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జహీరాబాద్ ఎంపీ సురేశ్ షెట్కార్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, నీలం మధు, కాట శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు.

# పెట్రోల్ బంక్ దగ్గర అగ్నిప్రమాదం

## లారీలో చెలరేగిన మంటలు

గోదావరిఖని,

గోదావరిఖనిలో అగ్నిప్రమాదం జరిగింది.. పెట్రోల్ బంక్ దగ్గర ఆగి ఉన్న లారీలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంగళవారం (జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి..గోదావరిఖనిలోని గంగా నగర్ పెట్రోల్ బంక్ దగ్గర అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. గత కొన్నిరోజులుగా పెట్రోల్ బంక్ దగ్గర ఆగి ఉన్న లారీలో మంటలు చెలరేగాయి. భారీగా మంటలు ఎగిసి పడటంతో విద్యుత్ తీగలకు కూడా మంటలు వ్యాపించాయి. లారీలో ఒక్కసారిగా మంటలు చెలరేగడం, పక్కనే పెట్రోల్ బంక్ కూడా ఉండటంతో భయాందోళనకు గురయ్యారు స్థానికులు. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలానికి చేరుకున్న ÷ర్ సిబ్బంది మంటలను ఆర్పేశారు. ÷ర్ సిబ్బంది సకాలంలో స్పందించడంతో పెను ప్రమాదం తప్పిందని అంటున్నారు స్థానికులు. ఈ ఘటనలో ప్రాణనష్టమేమీ జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. ఆగి ఉన్న లారీకి సంబంధించిన వివరాలు, ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టారు పోలీసులు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# కవిత పార్టీతో బిఆర్ఎస్‌కే దెబ్బ !

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కొత్తపార్టీ ప్రకటన మరో నాలుగు రోజుల్లో రానుంది. ఆమె దూకుడు గా రాజకీయాలు నెరపుతున్నారు. టిఆర్ఎస్ పార్టీ పేరు ఖాళీగా ఉంది కనుక దానిని ఎవరైనా వాడుకో వచ్చని అన్నారు. అయితే ఈ నెల 25న ఆమె పార్టీ ప్రకటించనున్నారు. అప్పడే పార్టీ పేరు ఏంటన్నది తెలుస్తుంది. ఈలోగా చేరికలను ప్రోత్సహిస్తున్నారు. దళితులు, ఆదివాసీలు, బిసిలు లక్ష్యంగా ఆమె చేరికలను ప్రోత్సహిస్తున్నారు. ఇకపోతే టిఆర్ఎస్ పార్టీని పునరుద్ధరించే ఆలోచన ఉన్నట్లు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఇటీవల ప్రకటించారు. దీంతో ఇప్పుడు టిఆర్ఎస్ కవితకు దక్కిందా లేదా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయ మేమంటే తెలంగాణ ఏర్పడ్డ తర్వాత రెండు పర్యాయాలు అధికారం దక్కడంతో అహంకారంతో విర్రవీగడం, ప్రజలను కావాలనే దూరం పెటట్టం, సిఎం ప్రజలను కలవాల్సిన పనిలేదని చెప్పడం లాంటివన్నీ ప్రజలు గమనించారు. బుద్ధి చెప్పాలన్న నిర్ణయానికి వచ్చిన ప్రజలు కెసిఆర్‌ను ఓడించారు. ఎపిలో కూడా జగన్ ఇలాగే నిరంకుశంగా పాలించారు. సొంత డబ్బా కొట్టుకోవడం, సొంత ప్రయోజాలే పాలనగా చూడడం, మద్యం, ఇసుక, మట్టి మాఫియాలు పెరగడం వంటి కారణాలన్నీ తోడయ్యాయి. ప్రజాధనంతో విశాఖలో ఇంద్రభవనాలు కట్టుకోవడం వంటివన్నీ ఎదురుదెబ్బతీసాయి. అందుకే 11 సీట్లకే పరిమితం చేశారు. పాలకులు ఒళ్లు దగ్గరపెట్టుకుని పాలించాలి. తెలంగాణలో ఇప్పుడు రేవంత్ రెడ్డి, ఆయన మంత్రివర్గ సహచరులు కూడా ఇదేవిధంగా పనిచేస్తున్నారు. పైకి ప్రజాపాలన అని చెప్పి ప్రకటనలు చేయడం తప్ప, ఒక్క అభివృద్ధి పని జరగడం లేదు. ఇది రేవంత్ కూడా గుర్తించాలి. లేకుంటే కాంగ్రెస్ పార్టీకి కూడా ఇదే గతి పడుతుంది.

ఇకపోతే అపర చాణక్యుడిగా పేరొందిన కేసీఆర్ 2023 ఎన్నికల్లో ఓడిపోయాక కనసీం అసెంబ్లీకి రావడం లేదు. ప్రజల్లోకి రావడం లేదు. ఠంచన్‌గా జీతాలు మాత్రం పొందుతున్నారు. ఈ క్రమంలో పార్టీ పేరును మళ్లీ తెలంగాణ రాష్ట్ర సమితిగా మార్చే విషయం పరిశీలిస్తున్నామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు. టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చాలనుకున్నప్పుడు అది సరైన నిర్ణయం కాదని వచ్చిన విమర్శలను పట్టించుకోలేదు. సరికదా జాతీయ పార్టీగా ప్రకటించి పలు రాష్ట్రాల్లో ఊరేగారు. తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా మార్చాలనుకోవడం ఆత్మహత్యాసదృశం అవుతుందని వచ్చిన హెచ్చరికలను పెడచెవిన పెట్టారు. తెలంగాణ అన్న పేరుకు దూరమవడం తెలివి తక్కువ నిర్ణయమని గుర్తించలేకపోయారు. పార్టీలోని మెజారిటీ నాయకులు కూడా ఇదే అభిప్రాయంతో ఉండేవారు. అయితే ఎవరూ నోరు విప్పడానికి సాహసించలేకపోయారు. భిన్నాభిప్రాయాలను కేసీఆర్ ప్రోత్సహించేవారు కాదు. ఎవరు కూడా ఆయన నిర్ణయాలను నిలదీసే ధైర్యం చేసేవారు కాదు. ఇది పార్టీలో ప్రజాస్వామ్యం లేదనడానికి నిదర్శనం. కెసిఆర్ చెప్పిందే వేదం అన్నట్లుగా పార్టీ నడిచింది. ప్రాంతీయ పార్టీల్లో ఇది సహజమే అయినా ఆలోచనలను పంచుకోవాలి. కేసీఆర్‌లో అపర చాణక్యుడని, అనేక తెలివితేటలు ఉన్నాయని, ఆయన వేసే రాజకీయ ఎత్తుగడలకు తిరుగుండదని, ఆయన ఎలా చెబితే అలాగే జరుగు తుందని నమ్మే స్థితికి పార్టీ నేతలు వచ్చారు. ఈ కారణంగానే తెలంగాణ రాష్ట్ర సమితిని జాతీయ పార్టీగా విస్తరించి భారత రాష్ట్ర సమితి పేరిట ఇతర రాష్ట్రాలలో కూడా పోటీ చేసి తగినన్ని సీట్లు గెలుచుకొని కేంద్రంలో చక్రం తిప్పుతానని కేసీఆర్ పెద్ద ఎత్తున ప్రచారం చేసుకున్నారు. ఇతర ప్రాంతీయ పార్టీల నాయకులను కలిసి తనకుతాను అతిపెద్ద నాయకుడిగా ఊహించుకున్నారు. జాతీయ రాజకీయాల పేరుతో నేల విడిచి సాము చేసిన కెసిఆర్ బొక్కబోర్లా పడ్డారు. తెలంగాణను బాగుచేయకుండా, అవినీతికి గేట్లు తెరిచి, జాతీయ రాజకీయాలు అంటూ కేసీఆర్ ఊరేగడాన్ని తెలంగాణ సమాజం కూడా హర్షించలేదు. ఫలితంగానే 2023లో కెసిఆర్ ఓడించారు. పార్టీలో సమష్టి నిర్ణయాలు,



ఆలోచనలకు తావులేకుండా చేయడం వల్లనే కేసీఆర్ రాజకీయంగా దెబ్బతిన్నారు. దీనికితోడు తెలంగాణ ఉద్యమంతో సంబంధం ఉన్న వారిని బయటకు తరిమేశారు. తమకు తిరుగు లేకుండా చూసుకున్నారు. పార్టీలో పోరాటం చేసిన వారెవరూ లేకుండా చేయడం వల్లనే బీఆర్ఎస్‌కు ప్రస్తుత దుస్థితి ఏర్పడింది. తండ్రీ, తనయులదే పెత్తనంగా సాగింది. ఇద్దరు నేతల్లో నియంతృత్వ పోకడలు పెరగడంతో సమష్టి నిర్ణయాలకు ఆస్కారం లేకుండా పోయింది. అధికారంలో ఉన్నప్పుడు తప్పులు చేశామని ఇంత కాలానికి కేటీఆర్ అంగీకరించారు. ఇదొక శు భ పరిణామం. అధికారంలో ఉన్నప్పుడు అహంకారంతో, అతిశయంతో వ్యవహరించిన వారికి గుణపాఠాలు తప్పవు. ఎన్టీఆర్ అంతటి నాయకుడు కూడా ఎన్నికల్లో ఓడిపోయారు. ఈ ఉదంతాలు తెలిసి కూడా కేసీఆర్ అదే బాటలో అహంభావంతో వ్యవహరించారు. నేల విడిచి సాము చేశారు. పరాజయం మూటగట్టుకున్నారు. ఏ పార్టీకైనా బలమైన నాయకుడు ఎంత ముఖ్యమో స్వతంత్రంగా ఆలోచించి ప్రజాభిప్రాయాన్ని అధినాయకుడికి నిక్కచ్చిగా చెప్పగలిగిన నాయకులు కూడా అంతే అవసరం. కేవలం కొడుకు, అల్లుళ్లను పట్టుకుని వేలాడడం వల్లనే ఈ దుస్తితి ఏర్పడింది. కూతరు కవిత బయటకు పోయింది. ఆమె పార్టీ పెడితే మొదట దెబ్బతినేది కూడా బిఆర్ఎస్ అని గుర్తించాలి.

# విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా సదుపాయాలు కల్పించాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21:**

ప్రభుత్వ విద్యా సంస్థలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా



పూర్తి సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల



కేంద్రంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల, బాలుర గురుకుల పాఠశాలలను సందర్శించి అభివృద్ధి పనులు, వంటశాలలు, మెనూ అమలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, మెనూ అమలు ఇతర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, శు ద్ధమైన త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని, నాణ్యమైన విద్య బోధన చేయాలని తెలిపారు. వంటశాలలను పరిశీలించి విద్యార్థులకు ఆహారం తయారీలో శుభ్రత నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర వస్తువులను వినియోగించాలని తెలిపారు. బాలికల గురుకుల పాఠశాలలో కొనసాగుతున్న మూత్రశాలల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు చేస్తున్న చిత్రలేఖనం ప్రక్రియను పరిశీలించి, వారి నైపుణ్యతను అభినందించారు. చిత్రలేఖనంలో మరింత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21:**

బాలసదనం నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న బాల సదనం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా



కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 1 కోటి 34 లక్షల రూపాయల మిషన్ వాత్సల్య అంచనా నిధులతో బాలసదనం భవన నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని, పనులు త్వరగా పూర్తిచేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని సందర్శించి రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తో కలిసి దరఖాస్తుల పరిష్కారం వివరాలను పరిశీలించారు. భారత జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన జాతీయ రహదారి 63, 163 జి రహదారుల ఏర్పాటులో భాగంగా జిల్లాలోని ప్రాంతాలకు సంబంధించిన దరఖాస్తుల పరిష్కార చర్యలను వేగవంతం చేయాలని తెలిపారు. అనంతరం పట్టణంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి లో బెల్లి లలిత విగ్రహ ఏర్పాటుకు సహకరించాలి

## --భువనగిరి ఎమ్మెల్యే కు వినతి

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

తెలంగాణ గాన కోకిల బెల్లి లలిత విగ్రహాన్ని భువనగిరి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయుటకు తగిన సహాయ సహకారాలు అందించాలని విగ్రహ కమిటీ సభ్యులు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని కోరారు. మంగళవారం



భువనగిరి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి ప్రాంతానికి చెందిన బెల్లి లలిత విగ్రహం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయుటకు ప్రభుత్వ పరంగా, వ్యక్తిగతంగా పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బెల్లి లలిత విగ్రహ కమిటీ సమన్వయ కర్తలు సూర్య ప్రకాష్, జన్ని వెన్నెల, విగ్రహ ఏర్పాటు కమిటీ సభ్యులు భట్టు రామచంద్రయ్య, సామ మల్లారెడ్డి, పోత్నక్ ప్రమోద్ కుమార్, పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, బర్రె జహంగీర్, గుర్రాల శ్రీనివాస్, భువనగిరి శ్రీనివాస్ నేత, జాలిగం విగ్నేష్, శ్రీనివాసాచార్యులు, మర్రిపల్లి శ్రీనివాసులు,రాసాల నర్సింహా, మర్రి పాండు, గుండెబోయిన సురేష్, చిలుకల రమేష్, మహేష్, గుంటి పవన్, శ్రీరాం మురళికృష్ణ, బడుగు ఉదయ్, చిక్కుల వెంకటేశం, రెడ్ల రేపాక సర్పంచ్ దేశబోయిన బాలస్వామి, రాసాల బాలస్వామి, రాసాల నర్సింహా, ఏనుగు మల్లారెడ్డి, గుండెబోయిన బాలకృష్ణ, కాషపాక మహేష్, ఏడుమేకల మహేష్, వర్రె నర్సిహ్మా, ఊదరి బాలు,రామ్ రాజ్, భరత్, కొత్తపల్లి ఆనంద్, ఊదరి విక్రమ్ పాల్గొన్నారు.

# దేవరకొండలో గాలివాన బీభత్సం

## ఇంటిపై కూలిన భారీ వేపచెట్టు



**అక్షరకలం దేవరకొండ**

పట్టణంలో మంగళవారం సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. పట్టణంలోని ముత్యాలమ్మ వీధిలో అంజాద్ అనే వ్యక్తి నివాసంపై పక్కనే ఉన్న పురాతన వేపచెట్టు ఒక్కసారిగా కూలిపడింది. చెట్టు కూలిన సమయంలో ఇంట్లోనే ఉన్న కుటుంబ సభ్యులు తృటిలో ప్రాణాపాయం నుండి బయటపడ్డారు. అయితే, ఇంటి పైకప్పు రేకులు, సీలింగ్ పూర్తిగా ధ్వంసం కావడంతో బాధితుడికి భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది.ప్రమాదం గురించి తెలుసుకున్న దేవరకొండ మున్సిపల్ చైర్‌పర్సన్ వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించారు. మున్సిపల్ సిబ్బందితో కలిసి చెట్టును తొలగించే పనులను పర్యవేక్షించారు. వర్షాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పాత చెట్లు, శిథిలావస్థలో ఉన్న నిర్మాణాల పట్ల జాగ్రత్త వహించాలని అధికారులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# మునుగోడు ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి-- ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**అక్షరకలం చండూరు**



మునుగోడు నియోజకవర్గ సాగునీటి ప్రాజెక్టులపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నీటిపారుదల శాఖ అధికారులు, రిటైర్డ్ ఇంజనీర్లతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఉదయసముద్రం నుండి కిష్టాపురం వరకు ఎడమ కాలువ విస్తరణ, భూసేకరణ పనులను తక్షణమే పూర్తి చేయాలి.శివన్నగూడెం రిజర్వాయర్‌కు నీటిని తరలించే ఏదుల సొరంగ మార్గం, అప్రోచ్ కెనాల్ పనులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రాజెక్టులకు కావలసిన నిధులను ప్రభుత్వం నుండి తీసుకొచ్చే బాధ్యత తనదేనని, పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం ప్రణాళిక లేకుండా కేవలం కమిషన్ల కోసమే ప్రాజెక్టులు చేపట్టిందని, 90శాతం పూర్తయిన పనులను కూడా అసంపూర్తిగా వదిలేసిందని విమర్శించారు.ఈ సమావేశంలో సీఈ శ్రీనివాస్ రెడ్డి, రిటైర్డ్ ఇంజనీర్లు శ్యాం ప్రసాద్ రెడ్డి, సత్తిరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నాణ్యతే ప్రాధాన్యం

## మునుగోడు అభివృద్ధిపై ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సమీక్ష

**అక్షరకలం చండూరు**



నియోజకవర్గంలోని 161 గ్రామ పంచాయతీల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అధికారులతో కీలక సమీక్ష నిర్వహించారు. మునుగోడు క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో పంచాయతీరాజ్ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు మరియు నూతన రోడ్ల నిర్మాణ ప్రగతిపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు. గ్రామ పంచాయతీ భవనాలను జనాభా ప్రాతిపదికన గ్రేడ్లుగా విభజించి, భవిష్యత్తు అవసరాలకు తగ్గట్టుగా నిర్మించాలని సూచించారు. ముఖ్యంగా మండల కేంద్రాల్లోని భవనాలను మునుగోడు క్యాంపు కార్యాలయం తరహాలో మోడల్‌గా తీర్చిదిద్దాలన్నారు. భవనాలన్నీ ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా గ్రామాల మధ్యలోనే నిర్మించాలని, అవసరమైతే స్థల సేకరణకు నిధులు కేటాయిస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో మంజూరైన 58 పంచాయతీరాజ్ రోడ్ల పనుల్లో నాణ్యత పాటించాలని, ప్రమాదకర మలుపులు లేకుండా స్ట్రెయిట్ రోడ్లు నిర్మించాలని ఆదేశించారు. నిధులు తీసుకువచ్చే బాధ్యత నాది.. నాణ్యతగా పనులు పూర్తి చేసే బాధ్యత మీది" అని పేర్కొంటూ, తక్షణమే అన్ని పనులకు అంచనాలు రూపొందించి నివేదిక ఇవ్వాలని అధికారులను కోరారు.ఈ సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ ఈఈ గిరిధర్, డిఈలు భాలుచందర్, నాగేశ్వరరావు, ఏఈలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్వి నాయకులు అఖిల్

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షర కలం..**



సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ జన్మదిన వేడుకలు మంగళవారం సంగారెడ్డిలో ఘనంగా జరిగాయి. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో బీఆర్ఎస్వి నాయకులు అఖిల్ పాల్గొని ఎమ్మెల్యేని కలిసి శాలువాతో సన్మానించి మెమొంటోను అందజేసి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు,కార్యదర్శి నర్సింలు,వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఆట



# రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జోరుకి బ్రేక్..

## చరిత్ర సృష్టించిన టిమ్ డేవిడ్..

ఢిల్లీ క్యాపిటల్స్‌తో సొంత వేదిక బెంగళూరులో జరుగుతున్న ఐపీఎల్ లీగ్ మ్యాచులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బ్యాటర్లు రాణించారు. కఠినమైన పిచ్ కండీషన్‌లో ఆర్సీబీ బ్యాటర్లు 180 పరుగులు చేసి ప్రత్యర్థి జట్టుకు మోస్తరు టార్గెట్ ఇచ్చారు. చిన్నస్వామి స్టేడియంలో బెంగళూరు జట్టు గత 6 మ్యాచ్‌లలో ఒక్కటి కూడా ఓడలేదు. తాజా మ్యాచులో బెంగళూరు ఆటగాళ్ళు ఢిల్లీ క్యాపిటల్స్ బౌలింగ్‌ను సమర్థంగా ఎదుర్కోలేకపోయారు. స్టార్ బ్యాటర్ టిమ్ డేవిడ్ కేవలం 26 పరుగులు చేశాడు. అయితే ఒక చారిత్రాత్మక రికార్డు తన ఖాతాలో వేసుకున్నాడు. మరోవైపు, ఫిల్ సాల్ట్ ఒక బలమైన అర్ధ సెంచరీ సాధించాడు, కానీ రన్ మేషిన్ విరాట్ కోహ్లీ ఫ్లాప్ అయ్యాడు. టిమ్ డేవిడ్ ఈ మ్యాచ్‌లో 17 బంతులు ఆడి 26 పరుగులు మాత్రమే చేశాడు. తన ఖ్రూా కెరీర్‌లో 1000 పరుగులు పూర్తి చేసుకున్నాడు. బంతుల పరంగా టిమ్ డేవిడ్ ఐపీఎల్ లో అత్యంత వేగంగా వెయ్యి పరుగులు చేసిన 2వ బ్యాటర్‌గా నిలిచాడు. డేవిడ్ 560 బంతుల్లో 1000 పరుగులు పూర్తి చేశాడు. ఆర్సీబీ బ్యాటర్ కంటే ముందు 545 బంతుల్లో వెయ్యి పరుగులు ఆండ్రీ రస్సెల్ ఉన్నాడు. ట్రావిస్ హెడ్ 575 బంతుల్లోనే వెయ్యి పరుగులు చేయగా.. ఫిల్ సాల్ట్ సైతం 575 బంతుల్లో, హెన్రిచ్ క్లాసెన్ 594 బంతుల్లో 1000 రన్స్ సాధించి టాప్ 5 లో నిలిచారు. ఓపెనర్ ఫిల్ సాల్ట్ విధ్వంసం సృష్టించాడు. 38 బంతుల్లో 63 పరుగులతో అర్ధ సెంచరీ సాధించాడు. విరాట్ కోహ్లీ, దేవదత్ పడిక్కల్ కేవలం 19 పరుగులు, 18 పరుగులు చేసి అవుట్ అయ్యారు. ఫామ్‌లో ఉన్న కెప్టెన్ రజత్ పాటిదార్ కూడా త్వరగా ఔటయ్యాడు. కెప్టెన్ పాటిదార్ కేవలం 8 పరుగులు మాత్రమే చేశాడు. ఒకానొక స్టేజీలో బెంగళూరు 13 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 132 పరుగులతో ఉంది. భారీ స్కోరు ఖాయమని భావిస్తున్న సమయంలో ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లు విజృంభించారు. ఢిల్లీ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో చివరి 7 ఓవర్లలో బెంగళూరు జట్టు కేవలం 45 పరుగులు మాత్రమే చేయగలిగింది. అదే సమయంలో 4 వికెట్లు కూడా కోల్పోవడంతో బెంగళూరు జట్టు 200 పరుగులు మార్క్ దాటలేకపోయింది. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లు కెప్టెన్ అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, లుంగి ఎంగిడి తలో 2 వికెట్లు తీశారు. ముఖేష్ కుమార్ ఒక వికెట్ పడగొట్టాడు.

## ఉత్కంఠపోరులో ఢిల్లీ క్యాపిటల్స్‌దే గెలుపు

### చివరలో డేవిడ్ మిల్లర్ మెరుపులు


### ఈ సీజన్ లో బెంగళూరుకి ఇది రెండో పరాజయం

ఐపీఎల్ 2026లో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరిగిన ఉత్కంఠభరిత పోరులో ఢిల్లీ జట్టు విజయం సాధించింది. కేఎల్ రాహుల్ (57), స్టబ్స్ (60 నాటౌట్) హాఫ్ సెంచరీలతో రాణించారు. చివరలో డేవిడ్ మిల్లర్ మెరుపులు మెరిపించాడు. రెండు సిక్సర్లు కొట్టి ఢిల్లీకి విజయాన్ని అందించాడు. ఈ సీజన్ లో బెంగళూరుకి ఇది రెండో పరాజయం. అటు ఢిల్లీకి మూడో విజయం. వరుసగా రెండు మ్యాచులు నెగ్గిన బెంగళూరు.. మూడో మ్యాచ్‌లో ఓడిపోయింది. బెంగళూరు జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన ఆర్సీబీకి ఓపెనర్లు విరాట్ కోహ్లీ, ఫిల్ సాల్ట్ శుభారంభం అందించినప్పటికీ.. ఢిల్లీ బౌలర్లు మధ్య ఓవర్లలో కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి స్కోర్ వేగాన్ని కట్టడి చేశారు. ఆర్సీబీ ఓపెనర్లు కోహ్లీ (19), సాల్ట్ (63) తొలి ఓవర్ నుంచే ధాటిగా ఆడారు. మొదటి ఓవర్లోనే 13 పరుగులు రాబట్టి ఇన్నింగ్స్ వేగంగా మొదలుపెట్టారు. అయితే లుంగీ ఎంగిడి వేసిన 6వ ఓవర్లో కోహ్లీ భారీ షాట్‌కు ప్రయత్నించి ఔటయ్యాడు. ఓ వైపు వికెట్లు పడుతున్నా ఫిల్ సాల్ట్ నిలకడగా ఆడుతూ 38 బంతుల్లో 63 పరుగులు (4 ఫోర్లు, 3 సిక్సర్లు) చేశాడు. కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌లో సాల్ట్ ఔట్ కావడంతో ఆర్సీబీ ఇన్నింగ్స్ స్లో అయ్యింది. ఇక మధ్య ఓవర్లలో అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్ బెంగళూరు బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టారు. రజత్ పాటిదార్ (8), దేవదత్ పడిక్కల్ (18) ఎక్కువ సేపు క్రీజులో నిలవలేకపోయారు. అక్షర్ పటేల్ కీలకమైన సమయంలో టిమ్ డేవిడ్ (26) వికెట్ తీసి ఆర్సీబీని దెబ్బతీశాడు. చివరి 5 ఓవర్లలో ఆర్సీబీ బ్యాటర్లు భారీ స్కోరు సాధిస్తారని అనుకున్నా.. టీ నటరాజన్, లుంగి ఎంగిడి అద్భుతమైన యార్కర్లతో ఆర్సీబీ బ్యాటర్లను కట్టడి చేశారు. 19వ ఓవర్లో కేవలం 2 పరుగులు మాత్రమే ఇచ్చి ఢిల్లీ పైచేయి సాధించింది. చివరి ఓవర్లో భువనేశ్వర్ కుమార్ క్రీజులోకి వచ్చి ఒకట్రెండు పరుగులు తీయడంతో బెంగళూరు స్కోరు 175కి చేరింది. ఢిల్లీ బౌలర్లలో కుల్దీప్ యాదవ్ 2 వికెట్లు, అక్షర్ పటేల్ 2 వికెట్లు తీయగా, ఎంగిడి, ముఖేష్ కుమార్ చెరో వికెట్ పడగొట్టారు. ఇక 176 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్.. వరుస విజయాలతో దూసుకుపోతున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జైత్రయాత్రకి బ్రేక్ వేసింది. చివరి వరకు ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో.. చివరికి ఢిల్లీనే విజయం వరించింది. 176 రన్స్ టార్గెట్‌ను ఢిల్లీ జట్టు 19.5 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేజ్ చేసింది. మరోవైపు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) చరిత్ర సృష్టించింది. ఐపీఎల్ చరిత్రలోనే ఒకే వేదికగా 100 మ్యాచ్‌లు ఆడిన తొలి జట్టుగా నిలిచింది. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో శనివారం చిన్నస్వామి స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌తో ఈ ఫీట్ సాధించింది. చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీకి ఇది 100వ మ్యాచ్. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలోనే మరే జట్టు కూడా ఈ ఫీట్ సాధించలేదు. కోల్‌కతానైట్‌రైడర్స్, ముంబై ఇండియన్స్ తమ హోమ్ గ్రౌండ్స్ 90 కంటే ఎక్కువ మ్యాచ్‌లు ఆడి తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ఐపీఎల్ 2008లో ఇదే రోజు(ఏప్రిల్ 18న) చిన్నస్వామి స్టేడియం వేదికగా ఆర్సీబీ తొలి మ్యాచ్ ఆడింది. సరిగ్గా 18 ఏళ్ల తర్వాత ఇదే రోజు చిన్నస్వామి స్టేడియం వేదికగా 100వ మ్యాచ్‌ను పూర్తి చేసుకుంది. ఈ 100 మ్యాచ్‌ల్లో ఆర్సీబీ 49 గెలిచి 46 మ్యాచ్‌ల్లో ఓడింది. 4 మ్యాచ్‌ల్లో ఫలితాలు తేలలేదు. ఈడెన్ గార్డెన్స్ వేదికగా కేకేఆర్ 98 మ్యాచ్‌లు ఆడి 54 గెలిచింది. 42 మ్యాచ్‌ల్లో ఓడిన కేకేఆర్.. రెండింటిలో ఫలితాలు తేలలేదు. వాంఖడే స్టేడియం వేదికగా ముంబై 95 మ్యాచ్‌లు ఆడి 58 గెలిచింది. మరో 37 మ్యాచ్‌ల్లో ఓడింది. అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా 89 మ్యాచ్‌లు ఆడిన ఢిల్లీ క్యాపిటల్స్ 39 గెలిచి 49 మ్యాచ్‌ల్లో ఓడింది. చెపాక్ స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్ 80 మ్యాచ్‌లు ఆడి 53 గెలిచింది.



ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 175 పరుగులు చేసింది. ఫిల్ సాల్ట్(38 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 63) హాఫ్ సెంచరీతో రాణించగా.. టీమ్ డేవిడ్(17 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 26) పర్వాలేదనిపించాడు. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో లుంగి ఎంగిడి, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ రెండేసి వికెట్లు తీయగా.. ముఖేష్ కుమార్ ఒక వికెట్ పడగొట్టాడు. ఈ టోర్నీలో ఆర్సీబీ ఇప్పటి వరకు ఐదు మ్యాచ్‌లు ఆడి 4 విజయాలతో పాయింట్స్ టేబుల్‌లో రెండో స్థానంలో నిలిచింది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై శుభారంభం చేసిన ఆర్సీబీ సీఎస్‌కే, లక్నో సూపర్ జెయింట్స్‌లను ఓడించింది. రాజస్థాన్ రాయల్స్ చేతిలో మాత్రం ఓటమిపాలైంది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక





# వచ్చేయేడు స్టార్ హీరోల సందడి

## భారీ బడ్జెట్‌తో వస్తున్న ప్రముఖ హీరోల మూవీస్

తెలుగు చలనచిత్ర పరిశ్రమకే కాదు.. ఇండియన్ సినిమా హిస్టరీలో 2027 సంవత్సరం ఒక మైలురాయిగా నిలవబోతోంది. స్టార్ హీరోలందరూ గ్లోబల్ మార్కెట్‌ను లక్ష్యంగా చేసుకుని భారీ బడ్జెట్ చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఇండియన్ సినిమా స్థాయిని పెంచేలా, మునుపెన్నడూ లేని విధంగా ఈ క్రేజీ ప్రాజెక్టులు విడుదల కానున్నాయి. ప్రభాస్, మహేష్ బాబు, ఎన్టీఆర్, అల్లు అర్జున్ భారీ సినిమాలు బ్యాక్ టు బ్యాక్ విడుదల కాబోతున్నాయి. ప్రభాస్, సందీప్ రెడ్డి వంగ కలయికలో రాబోతున్న 'స్పిరిట్' మూవీ 2027 మార్చి 5న విడుదల కానుండగా.. ఈ పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామా బాక్సాఫీస్ విధ్వంసం సృష్టిస్తుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి.





ఇందులో ప్రభాస్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఇక దర్శక దిగ్గజం రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు కాంబినేషన్‌లో రాబోతున్న భారీ ప్రాజెక్ట్ 'వారణాసి' ఏప్రిల్ 7న రిలీజ్ కానుండగా, భారతీయ సినిమాకు హాలీవుడ్ స్థాయిలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతుందనే అంచనాలున్నాయి. ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న డ్రాగన్ కూడా వచ్చే ఏడాదిలోనే రిలీజ్‌కు సన్నాహాలు చేస్తున్నారు. 2027 ద్వితీయార్థంలో ఈ హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ విడుదల కానుందని తెలుస్తోంది. ఇక పుష్ప తర్వాత ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, మాస్ డైరెక్టర్ అట్లీతో చేస్తున్న సైన్స్ ఫిక్షన్ ఫిల్మ్ 'రాకా' కూడా నెక్స్ట్ ఇయర్ ఎండింగ్‌లో రిలీజ్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ సినిమాలో బన్నీ సరికొత్త అవతారంలో కనిపించబోతుండగా.. బాక్సాఫీస్ షేక్ అవడం గ్యారెంటీ అనే హైప్ ఉంది. మొత్తంగా.. వచ్చే ఏడాదిలో ఈ నలుగురు హీరోలు వెయ్యి కోట్ల సినిమాలు ఇవ్వడానికి సిద్ధమవుతున్నారు. ఖచ్చితంగా ఈ సినిమాలతో తెలుగు సినిమా స్థాయి మరింత పెరగడం ఖాయం.

## పెద్దిలో స్పెషల్ సాంగ్ కోసం సంయుక్త మీనన్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'పెద్ది'. ఈ సినిమా అనౌన్స్ చేసినప్పటి నుండి దీనిపై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. తాజాగా ఈ సినిమా గురించి ఒక క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఈ సినిమాలో ఒక ప్రత్యేక గీతం కోసం 'గోల్డెన్ లెగ్' సంయుక్త మీనన్‌ను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. రామ్ చరణ్ సినిమాల్లో పాటలు, ముఖ్యంగా మాస్ సాంగ్స్ ఏ రేంజ్‌లో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. 'పెద్ది' కోసం ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ అదిరిపోయే ట్యూన్ సిద్ధం చేశారని సమాచారం. ఈ మాస్ నంబర్‌లో రామ్ చరణ్ సరసన సంయుక్త మీనన్ ఆడిపాడనుందనే వార్త ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్ అయ్యింది. సంయుక్త తొలిసారిగా అఖండ 2 లో బాలయ్య సరసన జాజికాయ అనే స్పెషల్ సాంగ్ లో నటించి మెప్పించింది. ఇప్పుడు మరోసారి స్పెషల్ సాంగ్‌లో మెగా హీరోతో స్క్రీన్ షేర్ చేసుకోవడం విశేషం. అయితే ఈ స్పెషల్ సాంగ్ లో చరణ్ సరసన మానస వారణాసి, మృణాల్ ఠాకూర్, పూజాహెగ్డే వంటి భామల పేర్లు వినిపించాయి కానీ చివరికి సంయుక్తకు డైరెక్టర్ బుచ్చిబాబు గ్రీన్ సిగ్నల్ ఇసినట్టు తెలుస్తోంది. ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే స్పోర్ట్స్ డ్రామాగా 'పెద్ది' రూపొందుతోంది.



## పెద్ద మనసు చాటుకున్న చిరంజీవి

ప్రముఖ నటుడు చిరంజీవి మరోసారి పెద్ద మనసు చాటుకున్నారు. ఆపదలో ఉన్న తన సిబ్బందిని ఆర్థిక సాయంతో ఆదుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి నేనున్నానంటూ భరోసా ఇచ్చారు. మేకప్ ఆర్టిస్ట్ శివనాథ్ హార్ట్ సర్జరీ కోసం రూ.10.5 లక్షలు, మాజీ మేనేజర్ నరసయ్య సతీమణి బైపాస్ సర్జరీకి రూ.9.5 లక్షలు అందజేశారు. సాయం చేయడమే కాదు శస్త్ర చికిత్సల ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించి, ఆ కుటుంబాలకు అండగా నిలిచారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# అక్షరాల బాట.. ఉజ్వల భవిష్యత్తుకు బాట

తాటికోల్‌లో సందడిగా 'బడిబాట'



**అక్షరకలం దేవరకొండ**

వేసవి సెలవులు ముగియకముందే బడి గంటలు వినిపిస్తున్నాయి. విజ్ఞాన గనులైన ప్రభుత్వ పాఠశాలలు సరికొత్త హంగులతో విద్యార్థులను ఆహ్వానిస్తున్నాయి. మంగళవారం దేవరకొండ మండలంలోని తాటికోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. "మన ఊరు - మన బడి" నినాదంతో 2026-27 విద్యా సంవత్సరానికి గాను 'బడిబాట' కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఎంతో ఉత్సాహంగా ప్రారంభించారు.

### మారుతున్న సర్కారు బడి రూపురేఖలు..

ఒకప్పుడు ప్రభుత్వ బడి అంటే కేవలం పుస్తకాలకే పరిమితం అనే భావన ఉండేది. కానీ ఇప్పుడు దృశ్యం మారింది. తాటికోల్ పాఠశాలలో డిజిటల్ విప్లవం మొదలైంది. ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ ద్వారా అత్యాధునిక సాంకేతికతతో కూడిన బోధన అందుబాటులోకి రావడంతో విద్యార్థులు ఆసక్తిగా బడి బాట పడుతున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలలోని ప్రత్యేకతలను వివరించారు. కార్యక్రమం ప్రారంభమైన తొలిరోజే అడ్మిషన్ల కోసం తల్లిదండ్రులు ఆసక్తి చూపడం విశేషం. గ్రామంలోని వీధుల్లో విద్యార్థులు చేసిన నినాదాలు, పట్టుకున్న ప్లకార్డులు అందరినీ ఆలోచింపజేశాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బక్కయ్య , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, విద్యార్థులు మరియు గ్రామ పెద్దలు పాల్గొని బడిబాటను విజయవంతం చేశారు. కాగా ప్రభుత్వ పాఠశాలలు ఇప్పుడు కార్పొరేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోవు. ముఖ్యంగా 'మన ఊరు - మన బడి' కింద తాటికోల్ హైస్కూల్ రూపురేఖలు మారిపోయాయి. విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, యూనిఫామ్స్, పౌష్టికాహారం అందిస్తున్నామని పిల్లల బంగారు భవిష్యత్తు కోసం వెంటనే అడ్మిషన్లు తీసుకోవాలని తాటికోల్ ప్రధానోపాధ్యాయులు బక్కయ్య కోరారు.

# జమిలాపేట్ బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షునిగా ముక్కర్ల రమేష్ యాదవ్





**అక్షర కలం బీబీనగర్**

బీబీనగర్ మండలం జమీలాపేట గ్రామంలో భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆదేశానుసారం మాజీ ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్ అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా ముక్కర్ల రమేష్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఉపాధ్యక్షులు ఎరుకల క్రాంతి గౌడ్, ప్రధాన కార్యదర్శి చినాల రాము యాదవ్, సంయుక్త కార్యదర్శి కార్యదర్శి పంపారి సురేష్, సోషల్ మీడియా కార్యదర్శి పత్తి శివ, కోశాధికారి బండారి రమేష్ మరియు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన గ్రామ బిఆర్ఎస్ కమిటీని పలువురు నాయకులు కార్యకర్తలు అభినందించారు.

# ఇసుక వినియోగదారులు ఆన్ లైన్ లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**



జిల్లాలో ఇసుక సరఫరా పూర్తిగా మన ఇసుక వాహనం (ఎంఐవి) ద్వారా ఆన్లైన్ లో ఇందిరమ్మ ఇళ్లకు, స్వంత ఇంటి అవసరాలకు మరియు ప్రభుత్వ పనుల నిమిత్తం బుకింగ్ చేసుకొని పొందాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏడు (7) ఇసుక రీచులను గుర్తించడం జరిగిందన్నారు. జిల్లాలోని గుండాల, అడ్డగూడూరు, మోత్కూరు మరియు మోటకొండూరు మండలాల్లో ఇసుక బుకింగ్ మరియు సరఫరా ఆన్లైన్ విధానం లో జరగాలని, మాన్యువల్ విధానానికి స్వస్తి పలకాలని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల ప్రకారం, ఇసుక సరఫరాకు ఆన్లైన్ విధానం ద్వారానే జరగాలన్నారు. మీ సేవ లేదా ఇంటర్నెట్ ల నుంచి ఞఞఞ.ఝఖఖఱంబసఝఝష్ట్రఖఞఖఎ.ఞశీఎ వెబ్సైట్ ద్వారా మరియు స్మార్ట్ ఫోన్ నుంచి మన ఇసుక వాహనం మొబైల్ యాప్ ద్వారా ఇసుక అవసరం ఉన్న వారు ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకొని పొందాలన్నారు. ఆన్లైన్ ద్వారా ఇసుక బుకింగ్ మరియు రవాణా వల్ల ఇసుక అక్రమ రవాణాకు ఆస్కారం ఉండదన్నారు. ఇసుక రీచ్‌ల వద్ద నియమ నిబంధనలు కచ్చితంగా పాటించడంతో పాటు అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలని ఆదేశించారు. ప్రజలకు పారదర్శకంగా ఇసుక సరఫరా జరిగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

# కన్నీటి సుడిగుండంలో "ముగ్గురు" చిన్నారులు

## అమ్మానాన్నలను కాలం బలి తీసుకుంటే... అనాథలైన పసిప్రాయాలు

## ఆ బిడ్డలకు 'అమ్మ - నాన్న' అయ్యే దాతలు ఎక్కడ.?

## ప్రశ్నార్థకంగా మారిన భవిష్యత్తు.!

## దాతలారా కదలండి అంటున్న తండావాసులు

**అక్షరకలం చౌటుప్పల్**

విధి ఆ కుటుంబంపై పగబట్టింది. పచ్చని సంసారంలో విషాదగ్నిని రగిల్చింది. అనారోగ్యం రూపంలో వచ్చిన మృత్యువు కన్నవారద్దరినీ కబళించడంతో.. ఆ ముగ్గురు పసిప్రాణాలు ఇప్పుడు దిక్కులేని వారయ్యారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని కడప గండి తండాలో జరిగిన ఈ హృదయవిదారక ఘటన స్థానికులను కన్నీరు పెట్టిస్తోంది.

### విధి ఆడిన వింత క్రీడ..

తండాకు చెందిన మూడవత్ సక్రు, ఆయన భార్య పద్మ రెక్కాడితే గానీ డొక్కాడని సామాన్య జీవితం గడిపేవారు. ఉన్నంతలో తమ ముగ్గురు పిల్లలను అల్లారుముద్దుగా పెంచుకున్నారు. కానీ, కాలం కలిసి రాలేదు. అనారోగ్యంతో కొద్దిరోజుల వ్యవధిలోనే దంపతులిద్దరూ మృతి చెందారు. నిన్నటి వరకు అమ్మానాన్నల ఒడిలో ఆడుకున్న ఆ పిల్లలు, నేడు వారు లేరన్న నిజాన్ని కూడా గ్రహించలేని స్థితిలో



అనాథలుగా మిగిలిపోయారు.

### మనుషుల మధ్య మమకారం..

కన్నవారిని కోల్పోయి వీధిన పడ్డ ఆ చిన్నారులను చూసి తండా వాసులు చలించిపోయారు. ప్రస్తుతం ఆ పసిపిల్లల ఆకలి తీరుస్తూ గ్రామస్తులే అండగా నిలుస్తున్నారు. పొరుగునే ఉన్న పల్లగట్టు తండా వాసులు మానవత్వాన్ని చాటుకున్నారు. తమ వంతు సాయంగా రూ. 50,000 ఆర్థిక సహాయాన్ని అందించి ఆ పిల్లల కన్నీళ్లు తుడిచే ప్రయత్నం చేశారు.

### ప్రశ్నార్థకంగా మారిన భవిష్యత్తు...

గ్రామస్తుల సహకారం తాత్కాలిక ఊరటనిస్తున్నా, ఆ చిన్నారుల ముందున్న జీవితం చాలా పెద్దది. వారి చదువు, పోషణ, పెళ్లిళ్లు.. ఇలా ప్రతి అడుగులోనూ ఒక అభయం కావాలి. పిల్లలకిప్పుడు అమ్మానాన్నలు లేరు. వారి భవిష్యత్తు ఒక చీకటి గదిలా మారింది. దాతలు ముందుకు వచ్చి ఆదుకుంటే తప్ప ఆ పిల్లలు ప్రయోజకులు కాలేరు. దయచేసి ప్రతి ఒక్కరూ స్పందించండని కడప గండి తండా సర్పంచ్, గ్రామస్తుల వేడుకుంటున్నారు.

### దాతలారా కదలండి.!

సమాజంలో ఉన్న మంచి మనసున్న వ్యక్తులు, స్వచ్ఛంద సంస్థలు ఈ ముగ్గురు చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపాలని తండా ప్రజలు వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని తమ సానుభూతిని తెలిపారు. ప్రభుత్వం, దాతలు ఆదుకుని ఆ చిన్నారుల కలలు కల్లకుండా కాపాడతారని ఆశిద్దాం.

# యుద్ధ ప్రాతిపదికన ధాన్యం సేకరణ

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశం

## అధికారులతో మంత్రి సమీక్ష

## రాత్రి, పగలు కొనుగోలు చేయాలి

## హైదరాబాద్ తరహాలో

## నల్గొండ రోడ్ల అభివృద్ధి

## ఔటర్ రింగ్ రోడ్డు పనులు వేగవంతం

## నీటి కష్టాలు లేకుండా చర్యలు

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

నల్గొండ జిల్లాలో రబీ ధాన్యం సేకరణను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన నల్గొండలోని తన క్యాంపు కార్యాలయం ఇందిరా భవన్లో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తో కలిసి పౌరసరఫరలు, మార్కెటింగ్, డిఆర్డిఏ, రవాణా, కో ఆపరేటివ్ తదితర శాఖల అధికారులు,రైస్ మిల్లర్లతో రబీ దాన్యం సేకరణ పై సమీక్ష నిర్వహించారు. రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని, అన్ని కొనుగోలు కేంద్రాలకు పూర్తిస్థాయిలో లారీలను పంపించి రాత్రి ,పగలు ధాన్యం కొనుగోలు చేసి అవసరమైతే లైట్లు ఏర్పాటు చేసి ధాన్యాన్ని సేకరణ సేకరించాలని, రానున్న వారం ,పది రోజుల్లో రబి ధాన్యం సేకరణ పూర్తి చేయాల్సిన అవసరం ఉందని ఆదేశించారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని అన్ని కొనుగోలు కేంద్రాలలో తప్పనిసరిగా నీడ తాగునీరు ఏర్పాటు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని,లారీలు,హమాలీల కొరత లేకుండా చూడాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ధాన్యం పరిశీలించినట్లయితే నల్గొండ నియోజకవర్గంలోనే 2 లక్షల 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని, అందువల్ల నియోజకవర్గంలోని అన్ని కొనుగోలు కేంద్రాలకు వీలైనన్ని ఎక్కువ లారీలు ఏర్పాటు చేయాలని, ప్రతిరోజు 10,000 మెట్రిక్ టన్నులకు పైగా కొనుగోలు చేయాలని చెప్పారు. ఇంకా 10 శాతం కోతలు పూర్తి కావాల్సి ఉందని, రోడ్లపై ఎవరు ధాన్యం పోయరాదని, అవసరం అయితే పాఠశాల భవనాలు, ఫంక్షన్ హాల్ లాంటి చోట కొనుగోలు కేంద్రం ఏర్పాటు



చేయాలని, ప్రతి కేంద్రంలో ఒక కాంటాను అదనంగా ఉంచాలని, ఎక్కువగా ధాన్యం వచ్చేందుకు అవకాశం ఉన్న గ్రామాలను గుర్తించి అక్కడ ఎక్కువ లారీలు పంపించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ను ఆదేశించారు. మంగళవారం నుండే యుద్ధ ప్రాతిపదికన రాత్రి, పగలు కొనుగోలు ప్రారంభం చేసి, ఉన్న ధాన్యాన్ని లారీల ద్వారా మిల్లులకు పంపించాలని, మిల్లర్లు కూడా జాప్యం చేయకుండా వెంటనే ధాన్యాన్ని దిగుమతి చేసుకొని సహకరించాలని కోరారు. కనగల్, ధర్వేశిపురం తదితరచోట్ల ఖాళీగా ఉన్న వ్యవసాయ గోదాములలో ధాన్యం ఉంచేందుకు చర్యలు చేపట్టాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు.

### షెడ్యూల్ ప్రకారం కొనుగోలు...

అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రానున్న వారం, పది రోజుల్లో రబీధాన్యం సేకరణ పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించామని, షెడ్యూల్ ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, జిల్లాలో 6 మిల్లులు సీజ్ చేయడం వల్ల వచ్చిన మిల్లులకే ధాన్యం ఎక్కువగా వస్తున్నదని తెలిపారు. ఏ ఎం ఆర్ పి లైనింగ్ పూర్తి కావడం వల్ల నీటి సౌకర్యం పెరిగిందని, దీంతో రైతులందరూ బత్తాయి నిమ్మ తోటలను తీసేసి ధాన్యాన్ని పండిస్తున్నారని తెలిపారు. ఏది ఏమైనప్పటికీ రానున్న వారం,10 రోజుల్లో 90శాతం ధాన్యం కొనుగోలు పూర్తి చేస్తామన్నారు. తన నియోజకవర్గంతో పాటు, జిల్లాలో రహదారులు భవనాల శాఖ ద్వారా అవసరమైన అన్ని రోడ్లను ఏర్పాటు చేస్తున్నామని, ఔటర్ రింగ్ రోడ్డు త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రత్యేకించి పట్టణంలోని రోడ్లను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామని, హైదరాబాదులా నల్గొండ పట్టణం చుట్టూ రోడ్లను ఏర్పాటు చేస్తామని, ఎస్డిఎఫ్ నిధులతో పాటు, సిసి రోడ్లు, ఇతర పనులు నడుస్తున్నాయని, ఆయన తెలిపారు. అలాగే అన్ని పార్కుల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించామని, వేసవిలో నీటి ఎద్దడి రాకుండా అవసరమైతే ట్యాంకర్ల ద్వారా అన్ని వార్డులకు కృష్ణ నీటిని అందజేస్తామని, అందుకు తగ్గ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, రెవెన్యూ కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశం, మార్కెటింగ్ ఏడి ఛాయాదేవి, డిసిఓ పత్యా నాయక్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, ఆర్డీవో లావణ్య, మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తే సహించం -- వ్యవసాయ కార్మిక సంఘం

**అక్షరకలం దేవరకొండ**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని అస్తవ్యస్తం చేస్తూ, కూలీల పొట్టగొట్టే విధంగా 'విబిజి రాంజి' చట్టాన్ని తీసుకురావడం దుర్మార్గమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ మండిపడ్డారు. మంగళవారం కొండ మల్లేపల్లి ఎంపీడీవో కార్యాలయం ఎదుట వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి కూలీలు భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ.. యూపీఏ-1 హయాంలో కమ్యూనిస్టు పార్టీలు పోరాడి సాధించిన ఉపాధి హామీ పథకాన్ని మోదీ ప్రభుత్వం కుట్రపూరితంగా నీరుగారుస్తోందని ఆరోపించారు. పని ప్రదేశాల్లో కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆనంద్ విమర్శించారు. ఉపాధి హామీని నిర్వీర్యం చేసే విబిజి రాంజి చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి. పెండింగ్‌లో ఉన్న ఉపాధి కూలి బకాయిలను వెంటనే చెల్లించాలి. బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి రూ. 6 లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కావలి కృష్ణయ్య, మెట్టు వాస్కుల యాదయ్య, విజయశాంతి, సత్యనారాయణ, పార్వతమ్మ, సత్తయ్య, సత్యమ్మ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# దేవరకొండ ఎస్బీఐలో రూ. 2.65 కోట్ల భారీ మోసం

## నలుగురి అరెస్ట్..రూ. 2.42 కోట్లు స్వాధీనం

### వివరాలు వెల్లడించిన ఎస్పీ






అక్షరకలం దేవరకొండ,

దేవరకొండ పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్ బి ఐ ) అగ్రికల్చరల్ కమర్షియల్ బ్రాంచ్ లో జరిగిన భారీ ఆర్థిక మోసాన్ని నల్లగొండ జిల్లా పోలీసులు ఛేదించారు. కేవలం ఎనిమిది రోజుల్లోనే కేసును కొలిక్కి తెచ్చి, ప్రధాన నిందితులతో సహా నలుగురిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి రూ. 2. 42 కోట్లు 6 స్మార్ట్ ఫోన్లు, ఒక ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ కేసు వివరాలను వెల్లడించారు.
దేవరకొండ బ్రాంచ్‌లో ఐదేళ్లుగా కాంట్రాక్ట్ హౌస్ కీపింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న లెండల చక్రపాణికి కంప్యూటర్ పరిజ్ఞానం మెండుగా ఉంది. బ్యాంకు సిబ్బందికి కంప్యూటర్ పనుల్లో సాయం చేస్తూ, అంతర్గత వ్యవస్థలపై పట్టు సాధించాడు. అప్పుల బాధలో ఉన్న చక్రపాణి, సులభంగా డబ్బు సంపాదించేందుకు సూర్యాపేట బ్రాంచ్ మేనేజర్ పుట్ట వెంకట రామాంజనేయులుతో చేతులు కలిపాడు. నిందితుడైన బ్యాంకు మేనేజర్ రామాంజనేయులు తనకున్న అధికారంతో గత కొన్నేళ్లుగా లావాదేవీలు జరగని (ఇనాక్టివ్ ) 10 ప్రధాన ఖాతాలను గుర్తించాడు.ఆయా ఖాతాదారుల వివరాలతో వెబ్‌సైట్ల సాయంతో నకిలీ పాన్, ఇతర గుర్తింపు పత్రాలను సృష్టించారు. బ్యాంకులో రద్దీగా ఉన్న సమయంలో మేనేజర్ల లాగిన్ ఐడీలను గమనించి, చక్రపాణి రహస్యంగా ఖాతాలకు కొత్త మొబైల్ నంబర్లను లింక్ చేశాడు. అనంతరం యోనో యాప్ ద్వారా కొత్త పిన్ నంబర్లను సృష్టించి నగదును ఇతర ఖాతాలకు మళ్లించారు. రికవరీ ఏజెంట్ రాంలాల్, ఫోటోగ్రాఫర్ శివలు ఈ అక్రమ సొమ్మును డ్రా చేసేందుకు మధ్యవర్తులను ఏర్పాటు చేసి కమిషన్ పద్ధతిలో నగదును పంచుకున్నారు. హైదరాబాద్‌లోని కోటి బ్రాంచ్‌కు చెందిన పల్లటి నరేందర్ అనే ఖాతాదారుడి కేవైసీ అప్డేట్ అయినట్లు ఇమెయిల్ రావడంతో అతను వెంటనే అప్రమత్తమయ్యాడు. బ్యాంకును సంప్రదించడంతో ఈ భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. ఈ నెల 13న దేవరకొండ బ్రాంచ్ మేనేజర్ ఫణీంద్ర ఫిర్యాదు చేయడంతో పోలీసులు రంగంలోకి దిగి వారిని అరెస్టు చేసినట్లు ఎస్పి తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో లెండల చక్రపాణి (25) ప్రధాన నిందితుడు, హౌస్ కీపింగ్ ఉద్యోగి. పుట్ట వెంకట రామాంజనేయులు (37) సూర్యాపేట ఎస్‌బీఐ మేనేజర్. కేతవత్ రాంలాల్ (35) ఎస్‌బీఐ రికవరీ ఏజెంట్ మారేపల్లి శివ (31) – ఫోటోగ్రాఫర్ ఉన్నారు. కేసును సమర్థవంతంగా ఛేదించిన దేవరకొండ డీఎస్పీ ఎం.వి. శ్రీనివాస రావు, ఇన్స్పెక్టర్ పి. వెంకట్ రెడ్డి, ఎస్ఐ బి. రాజు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## పేద విద్యార్థుల చదువుకు "కోమటిరెడ్డి" దంపతుల భరోసా

### --24.50 లక్షల నగదు ప్రోత్సాహకాలు పంపిణీ





అక్షరకలం చౌటుప్పల్

మునుగోడు నియోజకవర్గంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ అండగా నిలిచింది. చౌటుప్పల్‌లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఫౌండేషన్ చైర్‌పర్సన్ లక్ష్మి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేశారు. 18 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు చెందిన 151 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు మొత్తం రూ. 24,50,000 నగదు బహుమతులు అందజేశారు. ఇంటర్‌లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికి వరుసగా రూ. 25,000, రూ. 15,000, రూ. 10,000 చొప్పున నగదుతో పాటు జ్ఞాపికలను అందజేశారు. ప్రభుత్వ విద్యను ప్రోత్సహించడం, పేద తల్లిదండ్రులకు ఆర్థికంగా అండగా నిలవడమే ఈ ఫౌండేషన్ ప్రధాన ఉద్దేశ్యం. "నేను బడిని గుడిలా భావిస్తాను. మన కోసం మనం బ్రతకడం కంటే, ఇతరుల కోసం బ్రతకడమే గొప్పతనం. విద్యార్థులు సెల్ ఫోన్లు, డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, గతంలో 10వ తరగతి విద్యార్థులకు సాయం చేసిన ఈ ఫౌండేషన్, ఈ ఏడాది ఇంటర్ విద్యార్థులకు కూడా చేయూతనిచ్చి విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంచింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యా, వైద్య రంగాల్లో మార్పులు వస్తున్నాయని, దానికి తమ వంతు సహకారం అందిస్తామని ఈ సందర్భంగా దంపతులు పేర్కొన్నారు.

## ఉపాధి పథకం కూలీలు ఎండాకాలంలో అప్రమత్తంగా ఉండాలి

### మాదారం గ్రామ సర్పంచ్ మందడి వెంకట్ రెడ్డి




అక్షర కలం బీబీనగర్

ఉపాధి హామీ కూలీలు ఎండాకాలం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మాదారం గ్రామ సర్పంచ్ మందడి వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం బీబీనగర్ మండలం మాదారం గ్రామ ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలంలో తగిన జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి పోలేపాక గణేష్ , ఆశా వర్కర్ సందెల పుష్ప, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ ఫలితాలలో ఎన్ ఆర్ ఎస్ విద్యార్థుల ప్రభంజనం

### --అభినందించిన యాజమాన్యం, విద్యార్థులు

అక్షరకలం కోదాడ

సోమవారం ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో కోదాడ పట్టణానికి చెందిన ఎన్ ఆర్ ఎస్ కాలేజీ విద్యార్థులు తమ ప్రభంజనాన్ని చాటి చెప్పారు. తమ కాలేజ్ చెందిన సుమారు 50 మంది విద్యార్థులు జాతీయస్థాయి విద్యాసంస్థల్లో ప్రవేశాలకు అర్హత సాధించడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా కాలేజ్ చైర్మన్ వద్దే రాజేష్ చౌదరి అన్నారు.జాతీయస్థాయిలో కాలేజీ కు చెందిన తొండపు దీపిక 438, గాదె జస్వంత్ 540, బి. విజయ్ 2952, బి.రేవంత్ 8231, జె. సుధాకర్ 10843, ఆర్. కార్తీక్ 14410, యారబోలు. శరణ్య 15220, బీ. శిరీష 17337, పొందూరి అమృత సుధావర్షిణి 28547 ర్యాంకులు సాధించినట్లు కాలేజ్ యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా మంగళవారం కాలేజీలో జరిగిన కార్యక్రమంలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను కాలేజ్ చైర్మన్ వద్దే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాలరావు, ప్రిన్సిపల్ జీ వీ, వైస్ ప్రిన్సిపల్ పీ ఎన్ ఆర్ లు అభినందించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ ఇంచార్జిలు ప్రవీణ్ , మౌనిక, ఇతర లెక్చరర్లు సిబ్బంది అభినందించారు.



## 10వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణనే లక్ష్యం

### --జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



అక్షరకలం కోదాడ

జిల్లాలో ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. మంగళవారం కోదాడ మండలం తమ్మర బండపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం 4లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందన్న అంచనా మేరకు జిల్లా వ్యాప్తంగా 340కి పైగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు 25వేల మెట్రిక్ టన్నుల పైగా ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, సోమవారం ఒక్కరోజే 8900 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్టు వివరించారు. గతంలో రోజుకు 5వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తుండగా వరి కోతలు ఎక్కువ కావడంతో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేశామని రోజుకు 10వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసే లా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని మౌళిక వసతులతో పాటు తేమ కొలిచే యంత్రలు, టార్ఫలిన్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు. లోడింగ్ చేసిన ధాన్యాన్ని మిల్లులలో వేగంగా అన్ లోడింగ్ చేసి తిరిగి కొనుగోలు కేంద్రాలను వచ్చేలా ఆదేశాలు ఇచ్చామన్నారు. కొనుగోలుకు అనుగుణంగా లారీలను ఏర్పాటు చేయాలని, అవసరం అయితే లారీల సంఖ్య పెంచాలని అధికారులను ఆదేశించారు. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఉదయం సమయంలోనే ధాన్యాన్ని కొనుగోలు చేసేలా ఆదేశాలు ఇచ్చామని, అదే విదంగా ప్రతి కొనుగోలు కేంద్రంలో నీడ, తాగునీటి సౌకర్యం, ఓఆర్ఎస్ లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. వాతావరణ మార్పుల దృష్ట్యా అకాల వర్షాలతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, తహసిల్దార్ వాజిద్ అలీ, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి

అక్షరకలం కోదాడ

ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి అని వ్యవసాయ కార్మిక సంఘం మహిళా నాయకురాలు వేలది పద్మావతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు ఉపాధి హామీ కూలీలు మెట్లతో నిరసన తెలిపి అనంతరం



ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ కు మెమోరాండం అందించి మాట్లాడారు.వెంటనే కూలి డబ్బులు అందించాలని పొద్దున ఫోటో సాయంత్రం ఫోటో రద్దు చేయాలని పని ప్రదేశాలలో త్రాగు నీరు, టెంట్, మెడికల్ కిట్లు సదుపాయాలు కల్పించాలని అదేవిధంగా వి బి జి రామ్ జి చట్టాన్ని వెంటనే రద్దు చేసి గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు. ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ స్పందించి విషయాన్ని జిల్లా కలెక్టర్ డిస్ట్రిక్ట్ తీసుకుని వెళ్తానని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్కె హమీద్, జరీనా, జయకృష్ణ, త్రివేణి, విజయమ్మ, సరిత, సంధ్య, సుధాకర్, శ్రీలక్ష్మి, సైదమ్మ తదితర ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

### పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ



అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21:

ప్రజా పాలన ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎంపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డిసిపి ఎ భాస్కర్, జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ, డిసిసి ప్రతినిధి రఘునాథ్ రెడ్డి లతో కలిసి అర్జీదారుల నుండి పలు సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు వంశీకృష్ణ మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. రహదారులు, త్రాగునీరు, పారిశుధ్యం ఇతర సమస్యలపై తెలియజేసినట్లయితే అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తామని తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపడుతున్నామని, ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకంలో భాగంగా 75 లక్షల మంది రైతుల కొరకు 6 వేల కోట్ల రూపాయలు అందించేందుకు చర్యలు తీసుకుంటుందని, రైతు సంక్షేమం కోసం అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. రైతు అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ రైతుల వెన్నంటే ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలోని మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి కొరకు కృషి చేస్తుందని, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలను వివిధ వ్యాపార రంగాలలో రాణించేందుకు రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహిస్తుందని తెలిపారు. అనంతరం అమృత్ భారత్ పథకంలో భాగంగా మంచిర్యాల పట్టణంలోని రైల్వే స్టేషన్ లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రజా పాలనలో పది సంవత్సరాలలో జరగని అభివృద్ధి రెండున్నర సంవత్సరాల కాలంలో జరిగిందని, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనుల కొరకు నిధులు కేటాయించి క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షిస్తూ వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా అమృత భారత్ పథకంలో 25 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, పనులు త్వరగా పూర్తిచేసే విధంగా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు, రైల్వే శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు ప్రారంభం

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21:

జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. మంగళవారం జిల్లాలోని మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని నంనూర్ డివిజన్ లో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, రైతు సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, ఈ నేపథ్యంలో రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ధాన్యం విక్రయించేందుకు వచ్చే రైతుల కొరకు వసతులు, ఎలక్ట్రానిక్ కాంటాలు, తేమ మిషన్, గోనె సంచులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గతంలో



రైతులు దళారుల కారణంగా పంట కొనుగోలులో చాల మోసపోయారని, ఇప్పుడు ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేయడం శుభ పరిణామమని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం తేమ శాతం ఉండాలని సూచించారు. స్థానిక రైతులు తమకు మరొక కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించి సంబందిత మార్కెటింగ్ అధికారులతో చర్చించి త్వరలోనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పథక సంచాలకులు డి సుభాష్, వ్యవసాయ అధికారి రామకృష్ణ, మార్కెట్ కమిటి చైర్మన్ ముని, డివిజన్ కార్పొరేటర్ లు లగిశెట్టి రాజయ్య, రాచమల్ల కమల, టిఎంసి చంద్రయ్య, వరి కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, ఏరియా లెవెల్ ఫెడరేషన్ ప్రతినిధి సామల మల్లీశ్వరి, మహిళా సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# నల్గొండ జిల్లాలో వానాకాలం "విత్తన" ప్రణాళిక సిద్ధం

### నాణ్యమైన విత్తనాలే లక్ష్యంగా ముందడుగు

### నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

### విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

రాబోయే వానాకాలం వ్యవసాయ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో విత్తనాల సమగ్ర ప్రణాళికకు తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ శ్రీకారం చుట్టింది. రైతులకు సమయానికి, నాణ్యతతో కూడిన విత్తనాలను అందించడమే పరమావధిగా ప్రత్యేక కార్యాచరణను రూపొందించింది.

#### 1.25 లక్షల క్వింటాళ్ల విత్తన అవసరం...

ఈ వానాకాలం సీజన్‌లో జిల్లాలో సుమారు 5 లక్షల ఎకరాల్లో వరి సాగు జరుగుతుందని అంచనా వేయగా, ఇందుకు దాదాపు 1.25 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరమవుతాయని అధికారులు లెక్కగట్టారు. ఇందులో భాగంగా తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా సుమారు 50 వేల క్వింటాళ్ల విత్తనాలను సరఫరా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. వరితో పాటు పెసర, మినుము, కంది వంటి అపరాల విత్తనాల సరఫరాకు కూడా పకడ్బందీ చర్యలు చేపడుతున్నారు.





#### సమీక్షా సమావేశం...

నల్గొండ జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో విత్తన డీలర్లు, సహకార సంఘాల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు ఉత్పత్తి నుంచి ధృవీకరణ వరకు ప్రతి దశలోనూ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఆధునిక ప్రయోగశాలల్లో శాస్త్రీయంగా పరీక్షలు పూర్తి చేసిన విత్తనాలను మాత్రమే మార్కెట్లో అందుబాటులో ఉంచుతున్నాం. వరి సాగుకు అవసరమైన సన్న, దొడ్డు రకాల విత్తనాల నిల్వలు సరిపడా ఉన్నాయి. అక్రమాలకు తావు లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం అనుమతించిన విత్తనాలను మాత్రమే విక్రయించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని చైర్మన్ హెచ్చరించారు. ప్రైవేట్ విత్తనాలపై రైతులు అతిగా ఆధారపడి మోసపోకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కేవలం రాయితీ విత్తనాల పైనే కాకుండా, రాయితీ లేని నాణ్యమైన విత్తనాల పంపిణీలోనూ సహకార సంఘాలు చురుగ్గా వ్యవహరించాలి. భూసారాన్ని పెంచే పచ్చిరొట్ట విత్తనాలను వానాకాలం ప్రారంభంలోనే సరఫరా చేసేలా ప్రణాళిక సిద్ధం చేశారు. త్వరలో రాబోయే కొత్త విత్తన చట్టం ద్వారా కల్తీ విత్తనాలను అరికట్టి, నిజాయితీ గల డీలర్లు, రైతులకు పూర్తి రక్షణ కల్పిస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ జిల్లా అధికారి శ్రవణ్ కుమార్, డిసిఓ పత్యా నాయక్, విత్తన అభివృద్ధి సంస్థ మేనేజర్ రాజీవ్, జెడిఎ సంధ్య, రీజినల్ మేనేజర్ కృష్ణవేణి, జిల్లా రైతు కిసాన్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 26న కొండమల్లేపల్లిలో భారీ 'హిందూ సమ్మేళనం'



అక్షరకలం దేవరకొండ

హిందూ ఐక్యతను చాటేందుకు ఈనెల 26న (ఆదివారం) కొండమల్లేపల్లి పట్టణంలో భారీ "హిందూ సమ్మేళనం" నిర్వహించనున్నారు. మంగళవారం పట్టణంలోని శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ నాయిని మాధవరెడ్డి, సమితి ప్రతినిధులు ఈ కార్యక్రమ కరపత్రాన్ని ఆవిష్కరించారు. సాగర్ రోడ్డులోని మార్కెట్ యార్డ్ లో ఆదివారం సాయంత్రం 6 గంటలకు కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పూజనీయ శ్రీ శ్రీ శ్రీ విశోక తీర్థ స్వామి హాజరుకానున్నారు. ఈ సందర్భంగా సమితి నాయకులు మాట్లాడుతూ.. హిందూ ధర్మ రక్షణే లక్ష్యంగా జరుగుతున్న ఈ కార్యక్రమానికి పార్టీలకతీతంగా ప్రతి హిందూ కుటుంబం తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి నీల లక్ష్మయ్య, గజ్జల చిత్తరంజన్ రెడ్డి, నాగిరెడ్డి రవీందర్ రెడ్డి, హిందూ సమ్మేళన సమితి గౌరవ అధ్యక్షులు బొడిగ సాంబశివ గౌడ్, అధ్యక్షులు ఏరుకొండ రాము, ప్రధాన కార్యదర్శి దాచేపల్లి నరేందర్, కోశాధికారి గుమ్మడవెల్లి జనార్దన్, వింజమూరి చంద్రమౌళి పాల్గొన్నారు. ఆంజనేయులు, నూతనగంటి ఈశ్వర్, గంట శ్రీనివాస్, బోడిగ శంకర్ గౌడ్, సముద్రాల సంతోష్, మిర్యాల పవన్ తదితరులు మద్దతు తెలిపారు.

## జంక్ ఫుడ్ వద్దు.. ఇంటి భోజనమే మేలు

### --- సుంకనపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో ఘనంగా పోషణ్ పక్వాడా



అక్షరకలం చిట్యాల

నల్గొండ జిల్లా చిట్యాల మండల పరిధిలోని సుంకెనపల్లి గ్రామ అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం 'పోషణ్ పక్వాడా' కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. పోషకాహారంపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా జరిగిన ఈ సమావేశంలో పలువురు అధికారులు, గ్రామ పెద్దలు పాల్గొని తల్లులకు, గర్భిణీలకు విలువైన సూచనలు చేశారు. ?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి కాలంలో పిల్లలకు మొబైల్ ఫోన్లు అలవాటు చేయడం వల్ల వారి మేధోశక్తి గణనీయంగా తగ్గుతోందని అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లలను డిజిటల్ తెరలకు దూరంగా ఉంచాలని తల్లులకు సూచించారు. అంతేకాకుండా పిల్లలకు కేవలం ఇంట్లో తయారు చేసిన స్వచ్ఛమైన ఆహారాన్ని మాత్రమే అందించాలని, జంక్ ఫుడ్‌ను పూర్తిగా నియంత్రించాలని కోరారు. గర్భిణీలు, బాలింతలు రక్తహీనత బారిన పడకుండా ఉండాలంటే ఆకుకూరలు, బెల్లం, పల్లీలు, రాగులు, పాలు మరియు గుడ్లను తమ రోజువారీ ఆహారంలో తప్పనిసరిగా తీసుకోవాలని వివరించారు. ?ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్ ఏ.సి.డి.పి.ఓ వెంకటమ్మ గ్రామ సర్పంచ్ సునీత స్కూల్ చైర్మన్, ఆశా కార్యకర్తలు మరియు అంగన్‌వాడీ టీచర్లు ఎన్. భాగ్యమ్మ, ఎం. రజిత, వై. సుజాత తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

### మైనంపల్లిలో 'పోషణ పక్షం' అవగాహన సదస్సు

అక్షర కలం దేవరకొండ

ప్రతి ఒక్కరూ నిత్యం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారానే ఆరోగ్యవంతులుగా ఉంటారని సూపర్వైజర్ విజయలక్ష్మి, డిసిపియు సభ్యురాలు అంజలి పేర్కొన్నారు. మంగళవారం మైనంపల్లి అంగన్‌వాడీ కేంద్రం మరియు దేవరకొండ కేజీబీవీ హాస్టల్‌లో 'పోషణ పక్షం' అవగాహన సదస్సు నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలు సిరిధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. శిశువు జన్మించిన మొదటి 1000 రోజుల ప్రాముఖ్యతను, అలాగే 3-6 ఏళ్ల మధ్య మెదడు అభివృద్ధి గురించి వివరించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, అనాథ పిల్లల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న 'మిషన్ వాత్సల్య' పథకం గురించి అవగాహన



కల్పించారు. అక్రమ దత్తత శిక్షార్హమని హెచ్చరించారు. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ కొర్ర రాంసింగ్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ సావిత్రి, డాక్టర్ స్వాతి, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నల్లగొండ నుంచే "కాంగ్రెస్" శంఖారావం

### కేసీఆర్ మళ్లీ వస్తే రాష్ట్రం అధోగతే

### బీఆర్ఎస్ అబద్ధాల కోటలను బద్దలు కొడతాం

### మూసీ అభివృద్ధిని అడ్డుకుంటే గుణపాఠం తప్పదు --మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

తెలంగాణలో మరో 20 ఏళ్ల పాటు కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని, త్వరలోనే నల్లగొండ వేదికగా 'కాంగ్రెస్ శంఖారావం' నిర్వహిస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఆ పార్టీ తీరుపై నిప్పులు చెరిగారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని మంత్రి మండిపడ్డారు. పొరపాటున కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్రం కోలుకోలేని విధంగా అప్పుల ఊబిలోకి కూరుకుపోతుంది. ధ్వంసమైన రాష్ట్ర ఖజానాను ఇప్పుడిప్పుడే గాడిలో పెడుతున్నాం అని ఆయన వివరించారు. అధికార దాహంతో, ఫ్రస్టేషన్‌లోనే కేసీఆర్ అవాస్తవాలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. మూసీ నది ప్రక్షాళన, అభివృద్ధిపై బీఆర్ఎస్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని మంత్రి తీవ్రంగా ఖండించారు. మూసీ తెలంగాణకు జీవనది, దానిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారు. అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే నల్లగొండ ప్రజలే బీఆర్ఎస్ నాయకులకు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. లోకంలో ఎవరికీ రాని అబద్ధాలు కేసీఆర్ కుటుంబానికే వస్తాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష ఓట్ల మెజారిటీతో గెలవబోతున్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ప్రాధాన్యత క్రమంలో నెరవేర్చి తీరుతామని మంత్రి స్పష్టం చేశారు.



## గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో విద్యుత్ నియంత్రిక ల ఎర్తింగ్ కు నీళ్ళు

### బీబీనగర్ గ్రామ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్

అక్షర కలం బీబీనగర్

బీబీనగర్ పట్టణంలోని విద్యుత్ వినియోగదారులకు, వేసవిలో ఐ/లో వోల్టేజ్ రాకుండా నాణ్యమైన విద్యుత్ అందివ్వాలనే సదుద్దేశంతో గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో పట్టణంలోని విద్యుత్ నియంత్రిక (ట్రాన్స్ఫార్మర్) ల ఎర్తింగ్ కు నీళ్ళు పోయాలని పాలకవర్గం నిర్ణయించామని గ్రామ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మంగళవారం గ్రామ పంచాయతీ ట్రాక్టర్ తో పట్టణంలోని ట్రాన్స్ఫార్మర్ ల ఎర్తింగ్ లకు నీళ్ళు పోశారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు గ్రామ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ కు, పాలకవర్గం సభ్యులకు, గ్రామ పంచాయతీ కార్యదర్శి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్, లైన్ మెన్ బాల్ నర్సింహ్మా కురుమ , శ్రీనివాస్ , రాజు పాల్గొన్నారు




## పేదల పాలిట సంజీవని సీఎం రిలీఫ్ ఫండ్

### --రూ 2.50 లక్షల ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

అక్షరకలం, చండూరు

చండూరు మున్సిపాలిటీ పరిధికి చెందిన మహమ్మద్ నజీర్ కుమార్తె అయానా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మానవత్వంతో స్పందించి, ఆ కుటుంబానికి అండగా నిలిచారు. చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ద్వారా చిన్నారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే, వెను వెంటనే స్పందించి ప్రభుత్వ సహాయం అందేలా చొరవ తీసుకున్నారు. ఈ క్రమంలో మంగళవారం మునుగోడు క్యాంప్ కార్యాలయంలో పాప చికిత్స నిమిత్తం మంజూరైన రూ 2,50,000 రెండున్నర లక్షల రూపాయల లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సి) పత్రాన్ని బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరప్రసాదమని(సి.ఎం .ఆం ్.ఎఫ్) ఇది వేల కుటుంబాల్లో వెలుగులు నింపుతూ లక్షలాది మంది ప్రాణాలను కాపాడుతోందని కొనియాడారు. నియోజకవర్గంలో ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరినీ ఆదుకోవడమే తన ప్రథమ కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. తమ కష్టకాలంలో పెద్ద మనసుతో స్పందించి భారీ ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి చిన్నారి తల్లిదండ్రులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఆత్మీయ భరోసా అమలు చేయాల్సిందే

**వీబీజీ రాంజీ తో పనికి దూరమవుతున్న పేదలు**

**ఉపాధి పని ప్రదేశాలలో వ్యకాస సర్వే**



**అక్షర కలం/ కారేపల్లి:**

కారేపల్లి: భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అంటూ ఆశ చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు భరోసా కల్పించడం లేదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. మంగళవారం సింగరేణి మండలంలో ఉపాధి పని నిర్వహిస్తున్న ప్రదేశాలలో వ్యకాస సర్వే నిర్వహించింది. ఈ సందర్భంగా వ్యకాస నేత కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధి హామీ జాబ్‌కార్డులు కలిగి భూమిలేని 22లక్షల మంది వ్యవసాయ కూలీలకు ఆత్మీయ భరోసా అమలు చేస్తామని అసెంబ్లీ ఎన్నికల ముందు నాటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన ఏడాదికి అరకొరగా అమలు చేశారని విమర్శించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన వీబీజీ రాంజీ తో పేదలు ఉపాధి దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్ లో ప్రతి సారీ నిధులు తగ్గించుకుంటూ వస్తుందని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు పరచి, విబిజీరాంజీ బిల్లుగా మార్పు చేసి కేంద్రం 60%నిధులు విడుదల చేసి మిగిలిన 40% నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరాయించాలని చెప్పటం సరి కాదన్నారు. యూపీఏ-1 ప్రభుత్వం 2005లో చేసిన చట్టాన్ని యధార్థంగా కొనసాగించాలని ఆయన. డిమాండ్ చేశారు. ఎండల వేడి తీవ్రతతో ఉపాధి కూలీలు ఇబ్బంది పడుతున్నారని, పని ప్రదేశంలో రెండుసార్లు ఫోటో పద్ధతిని ఎత్తివేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, పని ప్రదేశంలో టెంటు, మంచినీళ్లు మెడికల్ కిట్టు తదితర వసతులు కలిపించాలన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధి హామీ పని ప్రదేశాల్లో చేపట్టిన సర్వేలో వెలుగులోకి వచ్చిన సమస్యలనీ పరిష్కారానికి అధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు. ఈ సర్వే కార్యక్రమంలో వ్యకాస మండల అధ్యక్ష కార్యదర్శులు యనమనగండ్ల రవి,కేసగాని ఉపేందర్,నాయకులు పాసిని నాగేశ్వరరావు, చల్లా మల్లమ్మ, షేక్ సైదులు, కరపటి అరుణ, మద్దెల నాగయ్య, అన్నారపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాకొండ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం:

**– ప్రభుత్వ కేంద్రాల సద్వినియోగం చేసుకుని మధ్యవర్తుల ఆధిపత్యం నుంచి తప్పించుకోవాలి ;**

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,21)**

మరికల్: మరికల్ మండలం రాకొండ గ్రామంలో మంగళవారం వరి కొనుగోలు కేంద్రాన్ని, గ్రామ సర్పంచ్ గాదు పుల్లయ్య ,సెంటర్ ఇంచార్జ్ హరీష్,తీలేర్ సొసైటీ స్టాఫ్ లక్ష్మణ్ ,కృష్ణ ల ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కేంద్రం ప్రారంభం ద్వారా స్థానిక రైతులు తమ వరి



పంటను దూరం ప్రయాణించకుండా సమీపంలోనే అమ్మకానికి అవకాశం కల్పించబడింది. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'రైతు భరోసా' పథకం కింద భాగంగా ఈ కేంద్రం ఏర్పాటు చేయబడింది. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని, మధ్యవర్తుల ఆధిపత్యం నుంచి తప్పించుకోవాలని, నాయకులు, అధికారులు రైతులకు సూచించారు. రాకొండ గ్రామంలో వరి సాగు ప్రధానంగా జరుగుతున్నందున, ఈ కేంద్రం రైతులకు భారీ ఊరటను అందిస్తుందని తెలిపారు. కేంద్రం ద్వారా కనీస మద్దతు ధర ( ఎం ఎస్ పి) ప్రకారం పంట కొనుగోలు చేస్తారు, అందులో బోనస్‌లు కూడా జోడించబడతాయి.రాకొండ గ్రామ సర్పంచ్ గాదం పుల్లయ్య తదితరుల ఆధ్వర్యంలో ప్రారంభించి, రైతులకు అభినందాలు తెలిపారు. "ఈ కేంద్రం ప్రారంభం రాకొండ రైతులకు ఒక గొప్ప బూస్ట్. వరి పంటలను మంచి ధరకు అమ్ముకోవడానికి ఇది సహాయపడుతుంది. అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి, ప్రభుత్వ మినహాయింపులు, రవాణా సహాయం వంటి ప్రయోజనాలను పొందాలి" అని వారు అన్నారు. "గ్రామంలో వరి పంటలు పుష్కలంగా పండుతున్నాయి. ఇంతకు ముందు రైతులు మరికల్ లేదా దూరంగా ఉన్న మార్కెట్లకు వెళ్లి రవాణా ఖర్చులు భరించాల్సి వచ్చేది. ఈ కేంద్రం ద్వారా ఆ ఖర్చులు తగ్గించుకుని, మరింత లాభం పొందగలరు" అని తెలిపారు. "ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుంటోంది. ఈ కేంద్రం ద్వారా గ్రామంలో ఎక్కువ రైతులు ప్రయోజనం పొందనున్నారు" అని చెప్పారు. ఈ కార్యక్రమంలో, స్థానిక రైతులు, యువకులు,మహిళలు ,పాల్గొన్నారు.రైతులు కేంద్రం ప్రారంభానికి సంతోషం వ్యక్తం చేశారు. మరికల్ మండలంలో ఇలాంటి మరిన్ని కేంద్రాలు ప్రారంభమయ్యాయని గుర్తు చేశారు.

# దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక రైతన్న.;

**– ప్రభుత్వ పథకాలపై ప్రతి ఒక్కరికి అవగహన అవసరం ;**

**– చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కె. లక్ష్మీపతి గౌడ్ ;**

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,21)**

నారాయణపేట జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం జలాల్పూర్ గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇట్టి విజ్ఞాన సదస్సుకు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మీపతి గౌడ్ హాజరైన గ్రామస్తులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రైతు పంటలు పండించడం, పశుపోషణ, నీటి యాజమాన్యం, సాంకేతికతను వినియోగించుకొని, సేంద్రియ, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించి, రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలనీ తెలిపారు. ఇది మన అందరి ఆరోగ్యానికే కాదు, భూమికి కూడా మంచిదనీ. రైతులు తమ పంట పొలాల యొక్క భూసార పరీక్షలు చేయించుకొని, పంటల బీమా చేయించి, నష్టాలను అధిగమించవచ్చని, అధిక దిగుబడినిచ్చే విత్తనాలు, డ్రిప్ ఇరిగేషన్ వంటివి నీటిని ఆదా చేస్తాయని తెలిపారు.



బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టాలు, ఆడ పిల్లలకు చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేయడం నేరమని తెలిపారు. మహిళలకు ఎన్నో రక్షణ చట్టాలు ఉన్నాయని, నిత్యవసర సరుకుల చట్టం ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి తమ యొక్క రసీదులను జాగ్రత్తపరచుకంటే నష్ట పరిహారం పొందే వెసలుబాటు ఉంటుందని చెప్పారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా పేదవారు 15100 నెంబర్ కి కాల్ చేసి ఉచిత న్యాయాన్ని పొందవచ్చు అన్నారు. ఇట్టి కార్యక్రమానికి రాజేష్ (ఏ.ఈ.ఓ), మరియు అనిల్ కుమార్ (ఏ.ఈ.ఓ), బాల దినకర్ (ఎం.ఏ.ఓ), పంచాయతీ కార్యదర్శి కీర్తి, మహాలింగప్ప (గ్రామ సర్పంచ్), మధుసూదను (గ్రామ ఉప సర్పంచ్), నందీశ్వర్ (హెడ్ కానిస్టేబుల్ ), జయప్రకాశ్ (కానిస్టేబుల్) మరియు గ్రామ ప్రజలుపాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి స్వతంత్రంగా చదవగలిగే స్థాయికి చేరుకోవడమే లక్ష్యం... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంతో పఠన సామర్థ్యంలో గణనీయమైన పురోగతి

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ప్రతి విద్యార్థి స్వతంత్రంగా చదవగలిగే స్థాయికి చేరుకోవడమే లక్ష్యంగా ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.ఖమ్మం ఎస్ ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన ఎవ్రీ చైల్డ్ రీడ్స్ విజయోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గత ఆరు నెలలుగా జిల్లాలో విజయవంతంగా అమలు చేసిన ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం వల్ల విద్యార్థుల పఠన సామర్థ్యం గణనీయంగా పెరిగినట్లు స్వతంత్ర సంస్థ నిర్వహించిన తనిఖీల్లో వెల్లడైందని తెలిపారు. ఈ పురోగతిపై వారు సంతోషం వ్యక్తం చేశారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలంటే పఠన సామర్థ్యం అత్యంత కీలకమని భావించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పిల్లలతో ప్రత్యక్షంగా సంభాషిస్తూ నిర్వహించామని, వారానికి ఒకసారి అంచనాలు నిర్వహిస్తూ, ఫలితాల ఆధారంగా వ్యూహాలను మారుస్తూ ముందుకు తీసుకెళ్లామని అన్నారు.విద్యార్థుల స్థాయిని బట్టి ప్రత్యేక పాఠ్య సామగ్రిని రూపొందించా మని, ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి వారికి వేర్వేరు విధానాలు అమలు చేశామని తెలిపారు.ఏఐ సాంకేతికతతో ప్రత్యేక యాప్‌ను అభివృద్ధి చేసి, ఉపాధ్యాయులపై అంచనాల భారం లేకుండా సులభంగా విద్యార్థుల ప్రగతిని అంచనా వేయగలిగే విధంగా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఆనంద దాయకంగా రూపొందించడంతో పిల్లలు ఆసక్తిగా పాల్గొన్నారని పేర్కొన్నారు.డిసెంబర్ నెల నుంచి ప్రతిభావంతులైన విద్యార్థులకు, వెనుకబడిన విద్యార్థులకు వేర్వేరు పాఠ్య సామగ్రిని అందించామని, రోజూ పాఠశాల సమయాల్లోనే సాయంత్రం 3 నుండి 4 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ప్రతి రోజు ఉపాధ్యాయుల,విద్యార్థుల కార్యకలాపాలు, కథల పఠనం వంటి అంశాలతో సమగ్ర ప్రణాళికను అమలు చేశామని వివరించారు.అక్షరాలు, పదాలు, వాక్యాలు అనే మూడు స్థాయిలలో విద్యార్థుల పఠన సామర్థ్యాల అంచనా నిర్వహించామని తెలిపారు. అక్టోబర్‌లో కార్యక్రమం ప్రారంభించినప్పుడు సుమారు 55 శాతం విద్యార్థులు అక్షర స్థాయిలో, 34 శాతం పదాల స్థాయిలో, 11 శాతం వాక్య స్థాయిలో ఉన్నారని చెప్పారు. 21 వారాల కృషి ఫలితంగా ప్రస్తుతం 29 వేల మంది విద్యార్థుల్లో 85 శాతం మంది వాక్యాలు చదవ గలుగుతున్నారని, మొత్తం 21,309 మంది విద్యార్థులు వాక్య పఠనంలో నైపుణ్యం సాధించారని తెలిపారు.పిల్లలు సహజంగానే ఆసక్తి కలిగినవారని, వారికి పఠనంపై నమ్మకం పెరిగితే వారు మరింత జ్ఞానం స్వయంగా సంపాదించ గలరని అన్నారు. జిల్లాలోని పలు శాఖల అధికారులు కూడా పాఠశాలలను సందర్శించి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ, వెనుకబడిన మండలాలు, క్లస్టర్లలో మెరుగుదలకు సహకరించారని తెలిపారు.ఎన్నికలు, దసరా సెలవులు వంటి అనేక అంతరాయాలు వచ్చినప్పటికీ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగించా మని, అందువల్లే మంచి ఫలితాలు సాధించగలిగామని అన్నారు. ప్రతి







బుధవారం అంచనా ఫలితాలను విశ్లేషిస్తూ, నిరంతర కృషితో 11 శాతం నుంచి 85 శాతం వరకు సాధించిన ఈ ప్రయాణం ఒక్క రోజులో సాధ్యంకాలేదని, ప్రతి వారం మెరుగుదల సాధించామని తెలిపారు.ఈ విజయానికి ఉ, సిబ్బంది అందరూ గర్వించాల్సిన అవసరం ఉందన్నారు. తాను యూపిఎస్సి సన్నద్ధతలో ఉన్న సమయంలో అజర్ నివేదికల్లో 5వ తరగతి విద్యార్థుల్లో 55 శాతం మంది 2వ తరగతి పుస్తకాలు కూడా చదవలేరని పేర్కొనబడిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే ఖమ్మం జిల్లాలో ఇప్పుడు ఆ పరిస్థితి మారిందని అన్నారు.ఫిబ్రవరి 2026లో రాజజు=ా బృందం విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని అంచనా వేసిందని తెలిపారు. ఇదే సమయంలో ఎవ్రీ చైల్డ్ రీడ్స్ డేటా కూడా ఇదే స్థాయిలో ఉందని, డేటాలో ఎలాంటి వ్యత్యాసం లేకపోవడం ఈ కార్యక్రమం సమర్థతను నిరూపిస్తుందని తెలిపారు.మంచి పఠన నైపుణ్యాలు ఉండటం వల్ల విద్యార్థులు ఇతర విషయాలను సులభంగా అర్థం చేసుకుని విశ్లేషణాత్మక నైపుణ్యాలను పెంపొందించు కుంటారని చెప్పారు. రాష్ట్ర స్థాయిలో పద పఠనం సగటు 29 శాతం కాగా, ఖమ్మం జిల్లాలో 53 శాతం ఉందని, వాక్య పఠనం రాష్ట్రంలో 32 శాతం కాగా, ఖమ్మంలో 52 శాతం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం గణితం వంటి ఇతర విషయాలలో కూడా విద్యార్థుల ప్రతిభను పెంపొందించడంలో సహాయపడుతోందని అన్నారు.ఇప్పటికే విద్యార్థులకు ఒక గొప్ప నైపుణ్యాన్ని అందించామని, రాబోయే విద్యా సంవత్సరంలో 100 శాతం విద్యార్థులు వాక్యాలు చదవగలిగే లక్ష్యంతో ముందుకు సాగాలని అన్నారు. తదుపరి దశలో విద్యార్థుల పఠన వేగాన్ని పెంపొందించడం, అర్థ గ్రహణ నైపుణ్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. నిమిషానికి 30, 40, 50 పదాలు చదవగలిగే లక్ష్యాలను నిర్దేశించి పని చేయాలని తెలిపారు.రాబోయే విద్యా సంవత్సరంలో ఈ కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేసి ఇంకా మెరుగైన ఫలితాలు సాధించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు.లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఈ రోజు సివిల్ సర్వీసెస్ డే కావడం, ఇదే రోజు ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం విజయోత్సవాన్ని జరుపుకోవడం తనకు ఎంతో సంతృప్తిని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, జిల్లా యంత్రాంగం అందరూ ఎంతో నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు. గత ఆరు నెలల్లో 75 శాతం మేర పఠన సామర్థ్యంలో వృద్ధి సాధించడం విశేషమని పేర్కొన్నారు.ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం విద్యార్థుల పాఠన నైపుణ్యాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా అమలు చేసి ప్రతి విద్యార్థికి ఉపయోగపడేలా చేయాలని సూచించారు.అనంతరం ఈసిఆర్ అమలులో ఉత్తమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు మెమొంటోలు అందజేసి, విద్యార్థినీ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా విద్యా శాఖ అధికారి చైతన్య జైనీ, విద్యా శాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, సీఎంఓ ప్రవీణ్, మండల విద్యా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు, సంబంధిత అధికారులు, సాంస్కృతిక సారథి కళాకారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులుదళారులను నమ్మి మోసపోవద్దు

**రైతులకు మద్దతు ధర అందించేందుకు కొనుగోలు కేంద్రాలు**

**మార్కెట్ చైర్మన్ దేవులపల్లి యాదగిరి**



రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వ మద్దతు అందించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామని నంగునూర్ మండల మార్కెట్ చైర్మన్ దేవులపల్లి యాదగిరి తెలిపారు. ఈ రోజు మండలం లో నంగునూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆద్వర్యంలో నంగునూర్, ఘనపూర్, కొండం రాజపల్లి,అక్కనపల్లి, సిద్దన్నపేట గ్రామాలలో తహసీల్దార్ ప్రవీణ్ రెడ్డి తో కలిసి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు.కొనుగోలు కేంద్రంలో రైతుల కోసం ఏర్పాటు చేసిన టెంట్, నీటి వసతి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ధాన్యం తేమ శాతం పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడారు.మండలవ్యాప్తంగా రైతుల సౌకర్యం కోసం ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా ఇతర శాఖల ఆధ్వర్యంలో మొత్తం 24 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.సరైన తేమ వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు. ధాన్యం సేకరణ పై ఇప్పటికే మార్కెటింగ్, పౌర సరఫరాల శాఖ, జిల్లా వ్యవసాయ అధికారి, సహకార శాఖ అధికారి, రైస్ మిల్లర్లు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించామని గుర్తు చేశారు.కొనుగోలుకు కావలసిన ఎలక్ట్రానిక్ యంత్రాలు, గన్ని సంచులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. వేసవి నేపథ్యంలో రైతుల కోసం టెంట్లు, నీటి వసతి, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్ లు,సానదుల బాలపోచయ్య, ఘనపూరం సాయిలు,సంగు పురేందర్,సిలివేణి అరుణ బాయ్,పోతారాజు రేణుక రమేష్, ఉపసర్పంచులు ,శ్రీధర్ గౌడ్, రాగుల కృష్ణ, మార్కెట్ వైస్ చైర్మన్ సదులపవన్, బాగు శ్రీకాంత్ యాదవ్, డైరెక్టర్లు, రాజేశ్వర్, ఐలయ్య,రంగారెడ్డి కాంగ్రెస్ నాయకులు,రాగుల కనకయ్య, తుపాకుల శ్రీనివాస్,శేఖర్ రెడ్డి, రాజి రెడ్డి,రాజినీకాంత్, మైసయ్య, బంగారు నర్సింలు, రాజు, తతిథరులు పాల్గొన్నారు.

# చదువుతోనే ప్రతి ఒక్కరు ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు ; - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ;

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,21)**

చదువుతోనే ప్రతి ఒక్కరు ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమం 99 రోజుల కార్యక్రమం ధన్వాడ మండల కేంద్రంలో సంక్షేమ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఎస్సీ హాస్టల్లో జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. హాస్టల్లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారని అడిగారు 149 మంది విద్యార్థులు ఉన్నారని హాస్టల్ వార్డెన్ కలెక్టర్కు వివరించారు. హాస్టల్లో మరుగుదొడ్లు వంటగది సెప్టిక్ ట్యాంక్ నీటి సరఫరా తదితర వాటిని కలెక్టర్ పరిశీలించారు. వాటర్ ట్యాంక్ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. హాస్టల్ పరిసరాలలో పిచ్చి మొక్కలు ఇతర వ్యర్థ పదార్థాలు ఉంటే తొలగించి పరిశుభ్రంగా ఉంచాలన్నారు. హాస్టల్ పురాతనంగా ఉన్న మరమ్మతులు చేయించి మరింత అందంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అందుకు కావాల్సిన ఎస్టిమేట్ వేయాలని అధికారుల ను ఆదేశించారు. మిషన్ భగీరథ నీరు వస్తున్నాయి అని అడిగారు. డార్మిటరి రూమ్ చూసి పలు సూచనలు చేసినారు.లక్ష్మణ్ అనే విద్యార్థిని నీవు బాగా చదివి ఏం అవుతావు అని ప్రశ్నించగా అడ్వకేట్ అవుతానని విద్యార్థి బదులిచ్చాడు. అంబేద్కర్ క్విజ్ లో పాల్గొన్న విద్యార్థులకు 1స్ట్ ప్రైజ్ దేవళింగేశ్వర్, 2అం ప్రైజ్ లక్షన్ నీ డిక్షనరీ ఇవ్వడం జరిగింది. ఈ. డి. ఎస్.సి.కార్పొరేషన్ అబ్దుల్ ఖలీల్ తహసీల్దార్, ఎంపీ. డి. ఓ. పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో సంక్షేమ వారోత్సవాలను సమర్థవంతంగా నిర్వహించాలి..- కలెక్టర్ ప్రతీక్ జైన్ ;

**– విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహార పదార్థాలు అందించాలి ;**

**– విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం ;**

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,21)**



జిల్లాలో ప్రభుత్వ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో సంక్షేమ వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా 20 నుండి 26 వరకు నిర్వహించే సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా మరికల్ పీఎంశ్రీ సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాల, రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు అలాగే జూనియర్ కళాశాలలో సంక్షేమ వారోత్సవాలు సమర్థవంతంగా నిర్వహించాలని , కిచెన్ తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వంటగది, స్టోర్ రూమ్, రైస్ రూమ్ లో బియ్యం చూసినారు, డైనింగ్ హాల్ తో పాటు పరిసరాలను పరిశీలించారు. ఫ్యాన్స్ లైట్స్ అన్ని ఉన్నాయ్ ప్రిన్సిపల్ నీ అడిగినరూ.బిల్డింగ్ మొత్తం తిరిగి చూసినారు. మెనూను తప్పక పాటించి పిల్లలకు సమయానికి ఆహార పదార్థాలను అందించాలని సూచించారు.ఈ సందర్భంగ విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించి విద్యార్థులతో కలిసి కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్, ప్రిన్సిపాల్ తాసిల్దార్ పి ఆర్ ఈ ఈ ఎంపీడీవో టీచర్లు, సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు..

# విద్యార్థుల్లో భద్రతా అవగాహన పెంపు :

**– రిషి హై స్కూల్‌లో షీ టీమ్ అవగాహన కార్యక్రమం ;**





**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,21)**

మరికల్, నారాయణపేట జిల్లానారాయణపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో షీ టీమ్ సిబ్బంది, మరికల్‌లోని రిషి హై స్కూల్ విద్యార్థులకు రక్షణ, వ్యక్తిగత భద్రత, చట్టపరమైన అవగాహనపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.

**గుడ్ టచ్–బ్యాడ్ టచ్ గురించి సరళ వివరణ**

షీ టీమ్ అధికారులు చిన్నారులకు అర్థమయ్యే సులభ భాషలో ‘గుడ్ టచ్ అంటే ఏమిటి, బ్యాడ్ టచ్ ఎలా గుర్తించాలి’ చెప్పారు. అనుచిత ప్రవర్తనలు గమనించినప్పుడు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు వెంటనే తెలియజేయాలని, భయపడకుండా ధైర్యంగా స్పందించాలని సూరినారు.

**పి ఓ సి ఎస్ ఓ చట్టం వివరాలు**

ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రం సెక్షువల్ ఆఫెన్సెస్ యాక్ట్ (పిఓసిఎస్ఒ) గురించి సమగ్రంగా తెలిపారు. ఈ చట్టం చిన్నారులపై లైంగిక దుర్వినియోగాన్ని అరికట్టడం, బాధితులకు రక్షణ కల్పించడం ఎలా జరుగుతుందో వివరించారు. రోడ్డు భద్రత నియమాలుట్రాఫిక్ నియమాలు పాటించడం, హెల్మెట్ ధరించడం, జీబ్రా క్రాసింగ్ వాడటం వంటి అంశాలను ప్రాధాన్యత ఇచ్చి చెప్పారు. చిన్న వయసులోనే భద్రతా అలవాట్లు పెంచుకోవాలని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, భద్రతా అప్రమత్తత పెంచిందని పాఠశాల యాజమాన్యం తెలిపింది. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని సందేహాలు అడిగి స్పష్టత పొందారు. పాఠశాల సిబ్బంది పోలీస్ శాఖ, షీ టీమ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసిన గ్రామ యువకుడు ఆసర్ల రాజు యాదవ్





**అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 21:**

సిద్దిపేట నియోజకవర్గంలో ని నంగునూర్ మండలం లో ని పాలమాకుల గ్రామం లో ఉపాధి హామీ కూలీలకు గ్రామ యువకుడు ఆసర్ల రాజు యాదవ్ మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం కూలీలతో మాట్లాడుతూ ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని కూలీలకు సూచించారు. తరచూ నీరు తాగుతూ ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఆసర్ల రాజు యాదవ్ తో పాటుఅసర్ల శ్రీనివాస్, బండి శ్రీనివాస్, వరదోల్ మల్లేశం, వరదోల్ తిరుపతి, పల్లె వెంకట్, వరదోల్ సాగర్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, పెర్కా నవీన్ కుమార్, ఆసర్ల ప్రశాంత్,సుంచు సతీష్, ఏటీ రంజిత్,వరదోలు రమేష్,ఏటీ బాబు, ఎండీ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపేట జిల్లా ఆర్డీఓ రాంచందర్ నాయక్‌పై ఏసీబీ మెరుపు దాడి. లంచం తీసుకుంటూ దొరికిన ఆర్డీవో రాంచందర్ నాయక్ ;

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,21)**



నారాయణపేట జిల్లా కేంద్రంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు మంగళవారం కీలక చర్య చేపట్టారు. ఆర్డీవో కార్యాలయంలో ఓ వ్యక్తి వద్ద నుంచి రూ.25 వేలు లంచం తీసుకుంటుండగా ఆర్డీవో రాంచందర్ నాయక్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు సమాచారం. ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ నేతృత్వంలో అధికారులు ఆర్డీవో కార్యాలయం, ఆయన నివాసంలో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. లంచం డిమాండ్ చేసినట్టు వచ్చిన ఫిర్యాదు ఆధారంగా అధికారులు నిఘా పెట్టి, నగదు మార్పిడి జరుగుతున్న సమయంలో దాడి చేసినట్లు తెలిసింది. ఈ ఘటనతో జిల్లా కేంద్రంలో ఒక్కసారిగా కలకలం రేగింది. ప్రభుత్వ కార్యాలయంలోనే ఉన్నతాధికారి పట్టుబడటంతో స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. సోదాల అనంతరం లెక్కలు, సంబంధిత రికార్డులు, ఇతర ఆధారాలపై అధికారులు పరిశీలన చేపట్టినట్లు సమాచారం. పూర్తి వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

# పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు సెంటర్‌లను ప్రారంభించిన ఏఎంసి చైర్మన్ మీసం మహేందర్ యాదవ్

## కొనుగోలు సెంటర్లలో రైతులకు నీడ, తాగు నీటి సౌకర్యం కల్పించాలి

**అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 21:**

సిద్దిపేట నియోజకవర్గంలోని చిన్నకోడూరు మండల వ్యాప్తంగా గంగాపూర్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ రోజు ఇంచార్జ్ మంత్రి వర్యులు వివేక్ వెంకటస్వామి, నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ఆదేశాల మేరకు గంగాపూర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాలు అయినా అనంతసాగర్, మల్లారం, కస్తూరిపల్లి, సికింద్లపూర్ గ్రామాలలో మార్కెట్ కమిటీ చైర్మన్ మీసం మహేందర్ యాదవ్ రిబ్బన్ కట్ చేసి,కొబ్బరికాయ కొట్టి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి



ఇబ్బందులు జరగకుండా టెంట్ (నీడ )ఏర్పాటు చేసి త్రాగు నీరు అందించి వడ్ల కొనుగోలు పారదర్శకంగా జరిగేలా చూడాలని మరియు ఎప్పటికి అప్పుడు సెంటర్ ను పర్యవేక్షిస్తూ సెంటర్ నుండి మ్యాచర్ వచ్చిన వడ్లు తూర్పర పట్టగానే వెంట వెంటనే వడ్లు రైస్ మిల్లుకు వెళ్ళేవిధంగా చూడాలని సంబంధిత అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో అనంతసాగర్ సర్పంచ్ గంగా పరుశరాములు, ఉప సర్పంచ్ నరసింహారెడ్డి, మల్లారం సర్పంచ్ లెంకలహరీష్ యాదవ్, ఉప సర్పంచ్ మహంకాళి మహేందర్, సికింద్లపూర్ సర్పంచ్ జయవర్ధన్ రెడ్డి, కస్తూరిపల్లి సర్పంచ్ తాళ్లపల్లి స్వామి, వైస్ చైర్మన్ రాజశేఖర్,డైరెక్టర్లు నముండ్ల వినోద్, మహమ్మద్ సలీశీ, రాజ వర్ధన్ రెడ్డి, విజయ రెడ్డి, సింగిరాల బాలలక్ష్మి, దేవరాయ సోని, పాకాల భూపతి రెడ్డి, మండల పార్టీ ఉప అధ్యక్షులు సందబోయిన పర్వరాం, ఎస్సీ సెల్ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, యూత్ కాంగ్రెస్ మండల మాజి అధ్యక్షులు అంతగిరి చెంద్రశేఖర్ ఆయా గ్రామాల కార్యకర్తలు ఇందిరమ్మ కమిటీ సభ్యులు గొట్టిపర్తి చంద్,దొంతరాబోయిన సంపత్,నక్క రాజు, దేవరాయ శేఖర్, కూన శ్రీను, నాయకులు నూనె నర్సింలు,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పుడమి తల్లి దినోత్సవ శుభాకాంక్షలు....

## – భూమి పేదవాడికి ఆత్మగౌరవంతో సమానం.....

**(కుంటి ముత్తయ్య... రిపోర్టర్ )**

**మెదక్/ కొల్చారం ఏప్రిల్ 21(అక్షర కలం):-**

భూమి కొన్ని వేల సంవత్సరాల క్రితం ఏర్పడిందిగా మనకు తెలుసు ఇలా ఏర్పడింది అనేదానికి ఖచ్చితమైన ఆధారాలు సామాన్యులుగా మనము చెప్పలేము ఈ భూమి అనేది ఈ విషయంలో ఒక గ్రహం సౌర కుటుంబంలో సూర్యుని నుండి మూడవ గ్రహంగా మనం చదువుకునే రోజుల్లో నుండి చెప్పుకుంటున్నాము, ఈ గ్రహంలోనే మానవుడికి సమస్త జీవరాసులు జీవనం కొనసాగించడానికి అనుకూలమైన గ్రహం కొండలు గుట్టలు నీరుతో కూడిన మహాసముద్రాలు ఉన్నటువంటి గ్రహం ఈ భూమిని రైతుల దున్ని పంట పండిస్తారు అలాగే ఇది వారసత్వపు ఆస్తి మరి ముఖ్యంగా పేదవాడికి వారసత్వంగా ఆస్తి ఉండవచ్చు(ప్రభుత్వం ఇచ్చిన భూమి ఆస్తి)భూమిలో కొన్ని వేల సంవత్సరాలుగా ఉండిపోయిన వ్యర్థపదార్థాల ద్వారా భూమిలో ఖనిజాలను బొగ్గు బంగారం ఇనుము అనేక రకాలైన మానజీవనానికి ఉపయోగపడే కనిజాలు లభించడం భూమి యొక్క ప్రత్యేకత భూమి పైన వ్యర్థాలు అనేకంగా పడవేస్తాము ప్లాస్టిక్ చెత్తాచెదరం పడవ ఇస్తాం భూమిపైన చెట్లు నాటడం ద్వారా ఆక్సిజన్ అలాగే చెట్ల ద్వారా వర్షాలు పడటానికి అవకాశం ఉంటుంది.గత కొద్ది 10,15 సంవత్సరాల లో తెలంగాణ రాష్ట్రంలో భూమి యొక్క విలువ అందనంత తారాస్థాయికి చేరుకుంటుంది.సామాన్యులు పేదవాడు తన ఆస్తిగా కొనుక్కోవడానికి వీలు లేనంతగా పెరిగిపోతుంది.భూమి యొక్క ధర పేదవాడు పేదవాడి గానే పడుతున్నాడు పేదవాడిగానే మరణిస్తున్నాడు మనిషి మరణించాక తన శివాని పూడ్చుకోవడానికి దహనం చేసుకోవడానికి కనీసం ఆరడుగుల భూమి లేకుండా పోయింది.ఈ రాష్ట్రంలో భూమి ప్రతి పేదవాడికి ఆస్తి హక్కు లాంటిది కదా! మరి ఎందుకు పేదవాడికి భూమి లేకుండాపోయింది.తరతరాలుగా భూమికి నోచుకోని జీవితాలు ఎన్ని ఏళ్ల స్వాతంత్ర భారతంలో ఇంకా పేదవాడిగా బ్రతుకుతున్నాడు.నిరుపేదలైనటువంటి వారిని గుర్తించి నివాస స్థలాలు పట్టా చేసి ఇవ్వాలి,వ్యవసాయ భూమి సాగు చేసుకోవడానికి ప్రభుత్వం అసైన్డ్ భూములు ఇవ్వాలి గత కొంతకాలంగా గత ప్రభుత్వాలు ఇచ్చినటువంటి నివాస స్థలాలు వ్యవసాయ అసైన్డ్ భూములు ప్రభుత్వాలు మారుతున్నటువంటి కార్యక్రమం లో పేదవాడికి ఆత్మగౌరవంగా ఉన్న భూమిని పరిశ్రమల పేరిట ఇండస్ట్రియల్




కారిడార్ పేరిట భూమిని లాక్కుంటున్న సందర్భాలు మనం చూస్తూనే ఉన్నాము ప్రస్తుత కాలంలో ఈ తెలంగాణ రాష్ట్రంలో “భూమి ఎవరి చేతుల్లో ఉంది” అతి తక్కువ జనాభా ఉన్న వారి దగ్గర అధిక మొత్తంలో భూమి ఉన్నది అతి ఎక్కువ జనాభా ఉన్న వారి దగ్గర చాలా తక్కువ భూమి ఉన్నది మరి దేశానికి రాష్ట్రానికి కావాల్సిన టాక్సీలు కట్టడం తమ శ్రమను పెట్టి రాష్ట్రాలను దేశాన్ని కాపాడడం జరుగుతుంది కదా పేదవారు, వారికి ఎందుకు భూమి లేకుండా పోయింది.ఇన్ని సంవత్సరాలుగా ఏ ఒక్కరు అయినా ప్రశ్నించిండ్రా,ఈ తెలంగాణ రాష్ట్రంలో గత కొంతకాలంగా డాక్టర్ విశారదన్ మహారాజు పేదవాడిని గుర్తించి పక్క ఇంటి నిర్మాణ స్థలాన్ని పట్టా చేసి ఇవ్వాలని వ్యవసాయ భూమి పట్టా చేసి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్రంలో ఒకే ఒక్కడు అడుగుతున్న నిరుపేదల నాయకుడు ప్రతి పేదవాడికి భూమిని పంచాలి భూమిని కాపాడాలి పర్యావరణాన్ని పరిరక్షించుకోవడానికి భూమి ప్రతి ఒక్కరికి ఆస్తి హక్కుగా ఉండాలి లక్షల ఎకరాలు భూమి ఉన్న తెలంగాణలో భూమిని పంచరు భూమి పుత్రులు అని చెప్పుకుంటూ ఉంటాం మనం ఆగస్టు 9న ఆదివాసుల దినోత్సవం జరుపుకుంటాం మరి ఈ దేశ భూమి పుత్రులుగా చెప్పుకుంటున్నప్పుడు కనీసం భూమి కూడా లేకపోవడం ఎంత అన్యాయం ఎంత దౌర్భాగ్యం ఈ తెలంగాణలో అతి తక్కువ జనాభా ఉన్న వారి దగ్గర రాజ్యం భూమి సంపద ఉంది మరి పేదలకు భూమి కావాలంటే రాజ్యం కోసం పోరాటం చేయలి అప్పుడు మాత్రమే ప్రతి పేదవాడికి భూమి పంచగలం మాట్లాడితే రైతు రాజు కావాలంటారు కనీసం కూడు గూడు,గుడ్డ లేనటువంటి ఆవాసానికి కూడా నోచుకోలేని దౌర్భాగ్య పరిస్థితుల్లో నేటి తెలంగాణ లోని మనం చూస్తున్నాం ఇక రైతు ఎలా రాజు అవుతాడు రైతు స్వరాజ్య వేదిక తెలిపిన ఘనంకాల ప్రకారం 70లక్షల మంది పట్టాదారు రైతులు ఉంటే అందులో 25 లక్షలకు పైగా కౌలు రైతులు ఉన్నారు.అంటే ఇక్కడ ప్రభుత్వ పథకాలకు నోచుకోలేని కవులు రైతులు అప్పులు చేసి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నేడు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నది 80 శాతానికి పైగా కవులు రైతులే ఆత్మహత్యలు చేసుకున్నాను తెలుస్తుంది.రాజ్యాంగ బద్ధంగా రాజకీయాలకు కనుక చేస్తే భూమి లేనోడికి భూమి పంచండి ఈ భూమి (పుడమి) తల్లి దినోత్సవం సందర్భంగా మీరు భూమిని పంచగలరా!కానీ మీరు పంచలేరు ఎందుకంటే భూమి ఏ ఆత్మగౌరవం,భూమి సంపదను సృష్టిస్తుంది,సంపద రాజకీయాన్ని సృష్టించగలుగుతుంది,రాజకీయ ఎత్తుగడతో అధికారాన్ని చేజిక్కించుకుంటారు అధికారానికి వస్తారందుకని భూమిని పంచరు ఎన్ని ఎకరాల భూమి ఉందని రైతుభరోసా విడుదల చేస్తారు.ఎవరి దగ్గర ఎక్కువ భూమి ఉంది రాజకీయ స్వలాభం కోసం చేస్తున్నటువంటి కుట్రబూరిత రాజకీయాలు భూమి పుడమి తల్లి దినోత్సవం సందర్భంగా మీరు ప్రభుత్వాలు పేదవాడిని గుర్తించి భూమిని పంచండి.

# పనులు నాణ్యతతో నిర్ణీత కాలంలో పూర్తి చేయాలి

## .... రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

నగర అభివృద్ధి పనులు నాణ్యతతో, నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 44వ డివిజన్‌లో కోటి 50 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 44వ డివిజన్ లో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రజలకు దీర్ఘకాల ప్రయోజనం చేకూరేలా నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనులు నిర్ణీత కాలంలో పూర్తయ్యేలా కాంట్రాక్టర్లు కట్టుబడి ఉండాలని తెలిపారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు పనులను పర్యవేక్షిస్తూ నాణ్యత కాపాడాలని సూచించారు. ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పూనుకొల్లు నీరజ, కమీషనర్ అభిషేక్ అగస్త్య, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అసిస్టెంట్ కమీషనర్ అనిల్ కుమార్, ఆర్డీఓ శ్రీనివాస్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# ఐ టి సి కర్మాగారంలో డ్రైవర్ దుర్మరణం.

## ఈ ఐటీసీ గేటు ముందు ధర్నా నిర్వహించిన డ్రైవర్ కుటుంబ సభ్యులు.



**అక్షర కలం/ పినపాక.**



బూర్గంపాడు మండలం సారపాక ఐ టి సి కర్మాగారంలో మంగళవారం ఫైర్ పైపులైన్ ను లారీ ఢీ కొనడంతో డ్రైవర్ మెడకు తీవ్ర గాయాలు కావడంతో డ్రైవర్ ను హాస్పిటల్ కి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. మృతి చెందిన డ్రైవర్ స్థానిక ముసలిమడుగు ప్రాంతానికి చెందిన తంబి గా గుర్తించారు . మృతుడి కుటుంబ సభ్యులు, ముసలిమడుగు గ్రామస్తులు మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఐటిసి గేటు ముందు ధర్నాకు దిగారు. సమాచారం అందుకున్న అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

# పిల్లల ఈత సరదా తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగల్చవద్దు...

-పిల్లలను ఒంటరిగా ఈతకు పంపొద్దు

-- మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దు....

- మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు.....

మెదక్/ కొల్చారం ఏప్రిల్ 21(అక్షర కలం):-




వేసవి సెలవుల నేపథ్యంలో పిల్లలు ఈతకు వెళ్లే విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తత పాటించాలని మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు సూచించారు. సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే పిల్లల ఈత సరదా ప్రమాదంగా మారే అవకాశముందని హెచ్చరించారు. నీటి లోతు తెలియకపోవడం, జారి పడటం వంటి కారణాలతో చిన్నారులు ప్రమాదాలకు గురవుతున్న ఘటనలు తరచుగా వెలుగుచూస్తున్నాయని పేర్కొన్నారు.కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయరాదన్నారు. పిల్లలకు ఈత నేర్పించాలని అనుకుంటే తప్పనిసరిగా తల్లిదండ్రులు లేదా పెద్దల పర్యవేక్షణలోనే నేర్పించాలని సూచించారు. గ్రామాల్లోని బావులు, చెరువుల వద్ద భద్రతా నియమాలు కచ్చితంగా పాటించాలన్నారు. ప్రమాదం జరిగక ముందే జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత ముఖ్యమని, పిల్లల సరదా తల్లిదండ్రులకు జీవితాంతం మిగిలే విషాదంగా మారకూడదని ఎస్పీ పేర్కొన్నారు. అదేవిధంగా మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం వల్ల ప్రమాదాలు చోటుచేసుకున్న ఘటనలను గుర్తు చేస్తూ, అటువంటి చర్యలకు దూరంగా ఉండాలని తల్లిదండ్రులనుహెచ్చరించా రు. మైనర్లకు వాహనాలు ఇచ్చినట్లు తేలితే తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.వేసవి కాలంలో పిల్లలు ఎక్కువ సమయం ఖాళీగా ఉండే పరిస్థితుల్లో, వారిని ఇంట్లోనే ఉంచి చదువు, క్రీడలు లేదా ఇతర సృజనాత్మక కార్యకలాపాల వైపు దారి చూపాలని ఎస్పీ సూచించారు. పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు, గ్రామస్తులు అందరూ సమిష్టిగా బాధ్యత వహించాలని కోరారు.

# రహదారులపై వరి ధాన్యం అరబెట్టడం ప్రమాదకరం....

## - జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు....

మెదక్ /కొల్చారం ఏప్రిల్ 21(అక్షర కలం):-




రహదారులపై వరి ధాన్యం అరబెట్టడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశముందని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. కొంతమంది రైతులు ధాన్యాన్ని రోడ్లపై అరబెట్టడం వల్ల వాహనాల రాకపోకలకు అంతరాయం కలగడమే కాకుండా ప్రమాదాలకు దారితీస్తోందని తెలిపారు. ధాన్యం చుట్టూ రాళ్లు పెట్టడం, బ్లాక్ పాలిథిన్ కవర్లతో కప్పడం వలన ముఖ్యంగా రాత్రి వేళల్లో వాహనదారులు అవి గమనించలేక ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయని వెల్లడించారు.రహదారులపై ధాన్యం అరబెట్టడం ప్రజల ప్రాణ భద్రతకు ముప్పుగా మారుతుందని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో రైతులు రహదారులను వినియోగించకుండా, గ్రామ పంచాయతీ ప్రాంగణాలు, ఖాళీ స్థలాలు లేదా రహదారులకు దూరంగా ఉన్న సురక్షిత ప్రదేశాలను ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని ఆయన సూచించారు. రోడ్డు భద్రతపై అప్రమత్తతతో వ్యవహరించడం ద్వారా ఇలాంటి ఘటనలను నివారించవచ్చని తెలిపారు.

# జనగణన ప్రక్రియకు ఎన్యూమరేటర్లు...

-సూపర్వైజర్ల పాత్ర కీలకం.... - కలెక్టర్ ప్రతిమాసింగ్...





మెదక్ /కొల్చారం ఏప్రిల్21(అక్షర కలం):-

మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సెన్సెస్ శిక్షణా కేంద్రాన్ని పరిశీలించారు. ఫీల్డ్ సిబ్బందికి జనగణన ప్రక్రియ, నియమాలు, బాధ్యతలపై అవగాహన కల్పించడం, డేటా సేకరణను సక్రమంగా నిర్వహించడం దీని లక్ష్యం. గా పేర్కొన్నారు జన గణనలో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్ల పాత్ర కీలకమని, 34 పాయింట్లను జాగ్రత్తగా అధ్యయనం చేయాలని కలెక్టర్ సూచించారు. సందేహాలుంటే అడగాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎఫ్ పి ఎస్ మండల కమిటీ ఎన్నిక

అక్షరకలం నల్గొండ

నల్లగొండ మండల పార్టీ లైజర్ పెస్టిసైడ్స్, సీడ్స్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక మంగళవారం జరిగింది. అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా జాలపర్తి నాగేశ్వరరావు, అధ్యక్షులు బండా శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు దొడ్డ నాగేశ్వరరావు వర్కింగ్ ప్రెసిడెంట్ తేలు రవి, ప్రధాన కార్యదర్శి వాసా మధు, సహాయ కార్యదర్శులు గాజుల చలపతి, ఉడత సైదులు, కోశాధికారి సుంకరి నాగరాజు, అసోసియేషన్ సభ్యులుగా జీ ప్రకాష్, శ్యాంసుందర్ రెడ్డి, మల్లికార్జున్, విగ్నేష్, రాము, యాదగిరిరెడ్డి, సాయికుమార్, పాపిరెడ్డి, సైదిరెడ్డి తదితరులు ఉన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సభ్యులు సత్కరించారు.



# సేంద్రియ వ్యవసాయంతో అధిక లాభాలు....

- సాంప్రదాయ పంటలు తగ్గించి కూరగాయల వైపు దృష్టి సారించాలి....

- కూరగాయల పంటలకు సబ్సిడీలు అందిస్తున్న ప్రభుత్వం....

- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్...

మెదక్ / కొల్చారం ఏప్రిల్ 21(అక్షర కలం):-





సేంద్రియ వ్యవసాయంతో అధిక లాభాలు పొందవచ్చునని, రైతులు సాంప్రదాయ పంటల నుండి లాభసాటి కూరగాయల సాగు వైపు మళ్లడం ద్వారా ఆర్థికాభివృద్ధి చెందుతారనిజిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. సాంప్రదాయ పంటలు తగ్గించి కూరగాయల వైపు దృష్టి సారించాలని కోరారు. కూరగాయల పంటలకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీలు అందిస్తుందన్నారు.మంగళవారం టేక్మాల్ మండలం చంద్రు తండాలో కలెక్టర్ పర్యటించారు . 256 మంది రైతులు పండిస్తున్న లాభసాటి కూరగాయల సాగును పరిశీలించి. రైతులను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు కష్టాన్ని నమ్ముకుని పనిచేస్తారని రైతే దేశానికి వెన్నుముక అనే నినాదానికి నిదర్శనంగా చంద్రు తండా నిలుస్తుంది అన్నారు సేంద్రీయ వ్యవసాయం వైపు మొగ్గు చూపుతూ లాభసాటి కూరగాయల పెంపకంతో కుటుంబాలు ఆర్థిక అభివృద్ధి చెందడం హర్షించదగ్గ విషయంగా పేర్కొన్నారు. టమాటా, కాకర, చిక్కుడు, సొరకాయ సేంద్రీయ ఎరువులతోపెంచడంతోపాటు, తోటలు కూడా ఎంతోఆరోగ్యవంతంగా పెరగడం నాణ్యత గల కూరగాయలు రైతులే స్వయంగా మార్కెట్కు తీసుకుని వెళ్లి వ్యాపారం నిర్వహించుకుని లాభాలు పొందుతున్నారన్నారు. ప్రభుత్వం ద్వారా సబ్సిడీ రూపంలో స్ప్రింక్లర్స్ అందించడం జరిగిందని అదేవిధంగా వ్యవసాయ అధికారులు రైతులకు కూరగాయల సాగుకు సంబంధించిన మెలకువలు అందించడం ద్వారా ఆర్థిక చేయూత కలుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు.వ్యవసాయ రంగంలో మారుతున్న కాలానికి అనుగుణంగా అడుగులు వేస్తూ, సంప్రదాయ మూస పద్ధతులకు స్వస్తి పలుకుతున్న రైతులు ఇప్పుడు లాభాల బాట పడుతున్నారని,ఎంతోమంది రైతులు సాగును లాభసాటి వ్యాపారంగామలుచుకుంటున్నారని తెలిపారు.ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని పంటలను పండించే విధంగా అధికారులు పక్కా ప్రణాళిక రూపొందించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, సర్పంచి స్రవంతి సర్దార్, మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్, ఏఈఓ వినోద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత చదువులతో గొప్ప స్థాయికి చేరుకోవాలి

సామాజిక రుగ్మతల నివారణకు విద్యార్థులు కృషి చేయాలి.

సంక్షేమ వారోత్సవాల్లో ఇన్చార్జి కలెక్టర్ ఆదర్శ సురభి.





గద్వాల అక్షర కలం

చదువుతోనే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, విద్యార్థులు చక్కగా చదువుకొని తాము అనుకున్న రంగాల్లో రాణించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఆదర్శ సురభి పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల రెండో రోజు మంగళవారం గద్వాల జిల్లా కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలోని అన్ని సంక్షేమ వసతి గృహాల్లో సంక్షేమ వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తోందన్నారు. విద్యార్థి దశలో చక్కగా చదువుకొని మంచి ఫలితాలు సాధిస్తే వారి భావి జీవితమంతా సంతోషంగా ఉంటుందన్నారు. చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ విద్యార్థులు రాణించి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. నృత్య, నాటక ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులను అభినందించారు. బాల్యవివాహాలు వంటి సామాజిక రుగ్మతలను నివారించేందుకు విద్యార్థులు తమ వంతుగా కృషి చేయాలన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో ఉండే సమస్యల పరిష్కారానికి ఈ వారోత్సవాల సందర్భంగా చేపట్టబోయే పనులకు సంబంధించిన ప్రతిపాదనలు చేయాలన్నారు. వసతి గృహ విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తోందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అధికారులు, వసతి గృహ వార్డెన్ లు వారం పాటు నిర్వహించే సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. వారోత్సవాల్లో భాగంగా వివిధ అంశాలపై విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు అధికారులతో కలిసి కలెక్టర్ బహుమతులను అందజేశారు. అంతకుముందు పలువురు విద్యార్థులు చేసిన నృత్య, నాటిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం కలెక్టర్, ఇతర అధికారులు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వంటగదిని, స్టోర్ రూమ్, తదితర పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నుషిత, బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా, ప్రత్యేక అధికారి నూకరాజు, గద్వాల తహసిల్దార్ హరికృష్ణ, స్థానిక కౌన్సిలర్ వేదవతి, మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ నాగరాజు, ఇతర అధికారులు, వార్డెన్లు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోపాటు సామాజిక అంశాల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలి.....

- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....

మెదక్/ కొల్చారం ఏప్రిల్ 21(అక్షర కలం):-



విద్యతోపాటు సామాజిక అంశాలపై విద్యార్థిని, విద్యార్థులు అవగాహన కల్పించాలని కలెక్టర్ ప్రతిమాసింగ్ ఉపాధ్యాయులకు సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 20 నుండి 26 వరకు సంక్షేమ వారోత్సవాలు ప్రారంభం అయిన నేపథ్యంలో రెండవ రోజు టేక్మాల్ మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ లో ఎంపీడీవో, ఎంఈఓ తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వసతి గృహంలోని స్టోర్ గది కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, తరగతి గదులు, మరుగుదొడ్లు, పరిసరాలనుపరిశీలించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూపరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షేమ పాఠశాలలో విద్యార్థుల యొక్క ప్రతిభను సృజనాత్మకతలను వెలికి తీయడం మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండేందుకు తీసుకోవలసిన చర్యలు వివిధ సబ్జెక్టులలో జ్ఞానాన్ని మరియు శీఘ్ర ఆలోచనా విధానాన్ని పరీక్షించడం కోసం క్విజ్ పోటీలు, బాలల హక్కుల, కార్యక్రమాలు, బాలల హక్కులు, విద్య మరియు ఆరోగ్య అవగాహనపై వీధి నాటకాలు, సామాజిక న్యాయం, విద్య మరియు పర్యావరణం – ఆంగ్లంలో మరియు తెలుగులో చర్చ ప్రసంగాలు సామాజిక న్యాయ, ప్రకృతి మరియు సంస్కృతి అంశాలపై సృజనాత్మక వ్యక్తీకరణ పై డ్రాయింగ్, పెయింటింగ్ తదితర అంశాలపై కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రియా యాయుద్దీన్, పంచాయితీ సెక్రెటరీ రాకేష్ , తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955